


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ మోకాలడ్డు

- పదేళ్లలోఎ భ్రష్టు పట్టించిన నేతలే చిల్లర రాజకీయాలు
- హరీష్ రావు, కెటిఆర్‌ల తీరుపై ఎంపి ఆగ్రహం
- సిఎం విజన్‌తో రాష్ట్రాభివృద్ధి చేస్తున్నారని చామల కితాబు

యాదాద్రి భువనగిరి,జూన్22 తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ఓ విజన్‌తో ముందుకెళ్తుంటే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం

➤ మిగతా 2వ పేజిలో..

TUESDAY 23RD JUNE 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 97 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 23 జూన్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 97 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

- దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ
- రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు



న్యూఢిల్లీ,జూన్22: ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత

➤ మిగతా 2వ పేజిలో..



## ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

- సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం
- బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హనుమకొండ,జూన్22: సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి

➤ మిగతా 2వ పేజిలో..

## మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామం

- ఆరుగురు ఉద్ధవ్ ఎంపిలు శిందే వర్గంలో చేరిక



ముంబయి,జూన్22 మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ)కు చెందిన ఆరుగురు ఎంపీలు శిందే నేతృత్వంలోని శివసేనలో చేరారు. దీంతో గడిచిన కొన్ని రోజులుగా శివసేన (యూబీటీ)లో చీలికపై జరుగుతున్న ప్రచారానికి తెరపడింది. 'ఆరు పులులు (ఎంపీలనుద్దేశించి) ఇప్పుడు అసలైన శివసేన ఫ్యామిలీలోకి వచ్చాయి. వారికి స్వాగతం. ఆపరేషన్ టైగర్ విజయవంతమైంది' అని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే ప్రకటించారు. శిందే క్యాంప్‌లో చేరిన ఎంపీల్లో ఓం రాజే నింబాల్కర్, సంజయ్ దిన పాటిల్,

➤ మిగతా 2వ పేజిలో..



## భువనగిరి కోటకు పూర్వ వైభవం

- టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తాం
- రోప్‌వే నిర్మించే అంశాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి

యాదాద్రి భువనగిరి,జూన్22: చరిత్ర కలిగిన పురాతన భువనగిరి ఖిల్లాకు పూర్వవైభవం తీసుకొస్తామని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనికి పర్యాటక శోభ కల్పిస్తామని అన్నారు. సోమవారం ఉదయం

➤ మిగతా 2వ పేజిలో..

## డబ్బులు లేక ఏ ఒక్కరూ చికిత్సకు దూరం కావద్దు

- 25 ఏళ్ల క్రితం ఓ సదాశయంతో ఈ ఆస్పత్రిని ప్రారంభించాం
- రజతోత్సవ వేడుకల్లో బసవతారకం ఛైర్మన్ బాలకృష్ణ
- చంద్రబాబు, వెంకయ్య, ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల హాజరు

హైదరాబాద్,జూన్22 ఎదలకు అండగా ఉండాలనే లక్ష్యంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభమైందని ఆసుపత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. రోజుకి 35 నుంచి 40 శస్త్రచికిత్సలు చేస్తున్నామని.. వేలాది మందికి ఇది ఓ ఆశాకిరణమని చెప్పారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి రజతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రులు అనుప్రియ పటేల్, పెమ్మసాని చంద్రశేఖర్, తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ, ఏపీ మంత్రి సత్యకుమార్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఎన్టీఆర్ కుటుంబసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. నటుడిగా, ఎమ్మెల్యేగా కాదు.. ఓ కొడుకుగా మీ ముందు నిలుచున్నా. మా అమ్మ బసవతారకం క్యాన్సర్ బారిన పడినప్పుడు ఎంతో బాధపడ్డాం. డబ్బు ఉంది కాబట్టి గట్టిగా పోరాడగలిగాం. డబ్బు లేని వారు ఈ వ్యాధితో ఎలా పోరాడుతారని మా అమ్మ ప్రశ్నించారు. అప్పుడే ఈ ట్రస్ట్ ఏర్పాటు ఆలోచన వచ్చింది. 3.75 లక్షల మందికి ఓపీ సేవలు అందించాం. బాధతో ఆసుపత్రికి వచ్చే వారు నవ్వుతూ తిరిగి వెళ్లాలి అనేదే మా ఉద్దేశం. భారత్‌లోనే మొటమొదటి

➤ మిగతా 2వ పేజిలో..



## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సిఎం భేటీ

కిషన్ రెడ్డితో కలసి వెళ్లిన రేవంత్.... మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ

న్యూఢిల్లీ,జూన్22: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై వారు

➤ మిగతా 2వ పేజిలో..

## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

- రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం
- నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



హైదరాబాద్,జూన్22 తెలంగాణ హక్కు ల పరిరక్షణెళి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవా రం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవా హక ప్రాంత రైతుల సాగు అవసరాల కు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అయినా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో దుర్ఘటన

- వాహనాలు తనిఖీ చేస్తుండగా దూసుకొచ్చిన లారీ
- డిటివో వెంకన్న అరక్కడిక్కడే మృతి

జయశంకర్ భూపాలపల్లి,జూన్22: జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం చెల్పూరు శివారులో సోమవారం విషాదకర ఘటన చోటుచేసు కుంది. రవాణా శాఖ కార్యాలయం ఎదుట జిల్లా రవాణా అధికారి డీటీఓ వెంకన్న వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, బొగ్గు లోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి ఆయనపైకిదూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వెంకన్నకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకన్న మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## భువనగిరి కోటకు పూర్వ వైభవం

భువనగిరి ఖిల్లా పైకి రోప్ వే నిర్మించే స్థలాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫోర్ట్ రిస్టోరేషన్ చేసి చరిత్ర తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు మూడు వందల మంది ప్రయాణికులు ఖిల్లా పైకి వెళ్లేలా రోప్ వే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట , భువనగిరి ఖిల్లా, కొలనుపాక సోమేశ్వర ఆలయం, స్వర్ణగిరి కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన టూరిజం శాఖను దేశంలో నంబర్ వన్‌గా గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో చారిత్రక కట్టడాలు ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి వందలాది మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. నెలకు రెండు రోజులైనా టూరిజంకు సమయం కేటాయించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యాటక స్థలాలకు వెళ్తే ప్రజల ఆలోచనా విధానం మారుతుందని... అనేక మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## డబ్బులు లేక ఏ ఒక్కరూ చికిత్సకు దూరం కావద్దు

బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రం అప్పట్లో ప్రారంభించాం.

ప్రభుత్వాలు మాకు ఎంతగానో సహకరించాయి. ఎన్నో సంస్థలు, ఎందరో దాతలు ఈ ప్రయాణంలో మాకు అండగా నిలిచారు. ఏ ఒక్క రోగి కూడా డబ్బు లేక క్యాన్సర్ చికిత్సకు దూరం కాకూడదు. 25 ఏళ్ల క్రితం చేసిన ప్రమాణాన్ని నిలబెట్టుకున్నాం.. భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం. అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తాం. హైదరాబాద్‌లో సేవలు మరింత విస్తరిస్తాం అని బాలకృష్ణ అన్నారు. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు- పురందేశ్వరి దంపతులు, కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ, సినీనటి గౌతమి తదితరులు పాల్గొన్నారు. రజతోత్సవ వేడుకల సందర్భంగా ఆస్పత్రి ప్రస్థానం, వైద్య సేవలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. క్యాన్సర్ చికిత్స రంగంలో ఆస్పత్రి అందిస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అతిథులు అభినందించారు.

## నటుడు చిరంజీవితో బిజెపి అధ్యక్షుడు రామ్ భేటీ

**మోడీ 12 పాలనపై పుస్తకాలు అందచేత**



హైదరాబాద్,జూన్22 తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ, సినీ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గత కొన్నేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ సినిమాలపైనే దృష్టి సారించిన చిరంజీవిని బీజేపీ కీలక నేత కలవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే అంశంపై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సంస్కరణలను వివిధ రంగాల ప్రముఖులకు వివరించే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగానే రామచందర్ రావు చిరంజీవిని కలిసి మోదీ ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాలు, ప్రచార పత్రాలను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, సామాజిక రంగాల్లో జరిగిన మార్పులపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.అధికారికంగా ఇది మర్యాదపూర్వక భేటీగా చెబుతున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం పలు విశ్లేషణలు కొనసాగుతున్నాయి. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన చిరంజీవి, అనంతరం ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాల్లో బిజీ అయిన ఆయన మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వస్తారా? అనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచు కున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

## ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ

చర్చించారు. ఐఆర్ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం. ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. సీఎం అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి.. సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ సెట్ చేశారు. ఈ సమావేశంలో ఆయన కూడా పాల్గొన్నారు. ఉప్పు నిప్పులా ఉన్న ఇద్దరు నేతలు ఒకే గదిలో కూర్చొని చర్చించడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామం

సంజయ్ జాదవ్, సంజయ్ దేశ్‌ముఖ్, నగేష్ పాటిల్ అష్టికర్, బౌసాహెబ్ వక్చౌరే ఉన్నారు. మొత్తం 9 మంది ఎంపీల్లో ఆరుగురు శిందే క్యాంప్‌లో చేరడంతో పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించకుండా జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. నాలుగేళ్ల క్రితం 2022 జూన్ 22న 40 మంది ఎమ్మెల్యేలు తమతో వచ్చారన్న శిందే.. ఇప్పుడు ఏకంగా 'సిక్స్' కొట్టామని పేర్కొన్నారు. శివసేన రెండో విడత విస్తరణ ప్రణాళికగా ఈ చేరికను అభివర్ణించారు. మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే ఇటీవల దిల్లీలో పార్లమెంటరీ పార్టీ సమావేశం ఏర్పాటు చేయగా.. కేవలం ముగ్గురు ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. దీంతో శివసేనలో మరోసారి చీలిక ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే కొన్ని రోజులుగా అధికార, విపక్ష కూటముల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ తాజాగా ఆరుగురు ఎంపీలు శిందే క్యాంప్‌లో ప్రత్యక్షమయ్యారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అందడం లేదన్న కారణంతోనే తాము పార్టీ మారుతున్నట్లు రెబల్ ఎంపీలు చెప్పుకొచ్చారు.

## శ్రీచరణ్ అన్ని లిమిట్స్ దాటాడు

**రాధాగాయత్రి చివరి ఫోన్ కాల్ ఆడియో**

విశాఖపట్నం,జూన్22 విశాఖకు చెందిన టెకీ రాధాగాయత్రి మృతి కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. భర్తతో కలిసి ఉత్తరాఖండ్ వెళ్లిన రాధాగాయత్రి అక్కడి హోమ్‌స్టేలో మృతిచెందిన విషయం తెలిసిందే. మొదట అనుమానాస్పద కేసుగా నమోదు అయినప్పటికీ.. గాయత్రి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త శ్రీచరణ్‌పై ముస్సోరి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. తాజాగా రాధాగాయత్రికి చెందిన చివరి ఆడియో వెలుగులోకి వచ్చింది. భర్త ప్రవర్తనపై గాయత్రి తన తల్లితో చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేసింది. 'నా మనసు పూర్తిగా విరిగిపోయింది. నా మీద అనుమానం, నా గురించి చెడుగా ప్రచారం చేస్తున్నాడు. నేనేదైనా తప్పు చేస్తే నేరుగా అడగమని మా అత్తయ్యతో అన్నాను. నేను ఇక నా భర్తతో మాట్లాడదలుచుకోవడం లేదు. ఏదైనా ఉంటే మా అమ్మవాళ్లతో మాట్లాడమని చెప్పా. ఇన్నాళ్లూ ఓపిక పట్టాను. నా భర్త అన్ని లిమిట్స్ క్రాస్ అయిపోయాడు' అని ఫోన్‌లో రాధాగాయత్రి చెబుతున్నట్లు ఆడియోలో ఉంది. తల్లితో గాయత్రి ఫోన్ సంభాషణ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## బయ్యారంలో అడవి జంతవుల మాంసం విక్రయం

- తనిఖీల్లో పట్టుకున్న అటవీశాఖ అధికారులు

మహబూబాబాద్,జూన్22 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని కాకతీయనగర్‌లో అడవి జంతువుల మాంసం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే అధికారుల రాకను గమనించిన కొందరు స్మగ్లర్లు అక్కడి నుంచి పరారయ్యారు. అధికారుల తనిఖీ సమయంలో మాంసం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌తో వేటగాళ్లు వాగ్వాదానికి దిగారు. పరిస్థితిని అదుపులోకి తీసుకున్న అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల తనిఖీల్లో సుమారు 30 కిలోల అడవి జంతువుల మాంసంతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఘటనపై సంబంధిత అటవీ చట్టాల కింద అధికారులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అడవి జంతువుల వేట, మాంసం విక్రయం, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వన్యప్రాణుల సంరక్షణకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు ప్రజలు కూడా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

## తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ మోకాలడ్డు

- పదేళ్లలోఎ భ్రష్టు పట్టించిన నేతలే చిల్లర రాజకీయాలు
- హరీష్ రావు, కెటిఆర్‌ల తీరుపై ఎంపి ఆగ్రహం
- సిఎం విజన్‌తో రాష్టాభ్రివృద్ధి చేస్తున్నారని చామల కితాబు

యాదాద్రి భువనగిరి,జూన్22 తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ఓ విజన్‌తో ముందుకెళ్తుంటే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌తో విద్య, వైద్యం, రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు పోతున్నారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై బావ, బామ్మర్దులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం భువనగిరిలో ఎంపీ చామల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి సినిమా వాళ్లతో అంటకాగి సినిమా మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయంలో సినిమా మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల జీవితాలు కేటీఆర్‌కు సినిమాలాగా కనపడుతున్నాయా.. అని కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన సూపర్ హిట్ అనుకుంటున్నారా...అని ప్రశ్నించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మిగులు రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన షోలే సినిమా కాదని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలన గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించి క్రాప్ డైవర్షన్‌పై అవగాహన కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పండించిన ధాన్యం అత్యధిక దిగుబడి వస్తే కేందప్రభుత్వం ఎందుకు కొనట్లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారని తెలిపారు. మెట్రోఫేజ్- 2 కోసం సంప్రదింపులు చేసి ఎల్ అండ్‌టీకి ఎగ్జిట్ ఇచ్చారని.. మెట్రోఫేజ్ -2ను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. మెట్రోఫేజ్-2పై బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మెట్రోఫేజ్ -2పై కిషన్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారని ప్రస్తావించారు. కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్ ఇప్పించాలని.. కలిసి అభివృద్ధిలో ముందుకెళ్దామని సీఎం అంటున్నారని అన్నారు. కేటీఆర్ బాధ్యతతో ప్రజల కోణంలో మాట్లాడాలని హితవు పలికారు. హైడ్రా పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. హైడ్రా హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకంగా మారిందని తెలిపారు. నాళాలు కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టాలని హైడ్రా భావిస్తోందా...? అని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరం ముంపునకు గురికాకుండా హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. బీజేపీ ఓటు, సీటు చోరీల గురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ్ర÷ర్ అయ్యారు. కేటీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై చిత్తశుద్ధి లేని మాటలు మాట్లాడుతున్నారని కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

- రాయదుర్గం భూమల వేలంపై హరీష్ రావు ఫైర్

మహబూబ్‌నగర్,జూన్22 హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిండని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్ని తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# సింగరేణిలో ఒక్క కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టదు

- రఫీడ్ , జీపీస్ , సీసీటీవీ నిఘాతో బొగ్గు రవాణా..
- చోరీలకు తావు లేదు బొగ్గు మాయమైందన్న ఆరోపణలు నిరాధార
- ఆర్జీ-3 జీఎం మధుసూదన్

రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 22 (అక్షరం న్యూస్):
సింగరేణిలో ఒక కిలో బొగ్గు కూడా పక్కదారి పట్టే అవకాశం లేదని, రఫీడ్ , జీపీస్ , సీసీటీవీ , కోల్ నెట్ వంటి అత్యాధునిక సాంకేతిక వ్యవస్థల ద్వారా ప్రతి టన్ను బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుడి వరకు నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ తెలిపారు. సోమవారం ఆర్జీ 3 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు మాయమైందని, భారీ స్థాయిలో చోరీలు జరిగాయని వస్తున్న ఆరోపణలు వాస్తవాలకు దూరమని, అవి సంస్థలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు.సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా వినియోగదారులకు సరఫరా అవుతుందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశలో డిజిటల్ పర్యవేక్షణ, భద్రతా తనిఖీలు, ఆన్లైన్ రికార్డింగ్ వ్యవస్థలు అమలులో ఉన్నాయని వివరించారు. రోడ్డు మార్గంలో బొగ్గు రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీస్ / జిపిఆర్ఎస్ ట్రాకింగ్, జియోఫెన్సింగ్ వ్యవస్థలు అమలులో ఉండటంతో వాహనాల కదలికలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గనులు, వెయిబ్రిడ్జిలు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, ఎంట్రీ-ఎగ్జిట్ గేట్లు, రైల్వే సైడింగ్లు, స్టాక్ యార్డుల వద్ద రఫీడ్ ఆధారిత బూమ్ బ్యారియర్లు, వందలాది సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేస్తూ ప్రతి కదలికను నమోదు చేస్తున్నాయని పేర్కొన్నారు..లిబొగ్గు చోరీలకు తావులేదు.. ప్రతి టన్ను డిజిటల్ పర్యవేక్షణలోనేలి సింగరేణిలో ప్రతి లారీ, ప్రతి రైల్వే వ్యాగన్ బరువు కోల్ నెట్ డిజిటల్ వ్యవస్థలో నమోదు అవుతుందని, లోడింగ్ సమయంలో నమోదైన బరువును అన్లోడింగ్ సమయంలో నమోదైన బరువుతో సరిపోల్చి తనిఖీ చేస్తామని తెలిపారు. ఏదైనా తేడా ఉంటే సంబంధిత రవాణా కాంట్రాక్టర్ నుంచి నష్టపరిహారం వసూలు చేస్తామని చెప్పారు. అదనంగా సింగరేణి సెక్యూరిటీ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, చెక్‌పోస్టులు,




ఆకస్మిక తనిఖీలు, హోలోగ్రామ్ చలానాలు, టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణతో బొగ్గు భద్రతను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. "ప్రతి టన్ను బొగ్గు డిజిటల్ పర్యవేక్షణలో, ప్రతి రవాణా భద్రతా నిఘాలో ఉంటుంది. పారదర్శకత, బాధ్యత, సాంకేతికతే సింగరేణి బొగ్గు నిర్వహణకు మూల సూత్రాలు" అని జీఎం మధుసూదన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాణ్యత విభాగం రామగుండం రీజియన్ జనరల్ మేనేజర్ సుజయ్ మోజుందర్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇన్‌చార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ, ఎస్‌వోటూ జీఎం ఎం. రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, ఐటీ మేనేజర్ ఆర్. రాజేశ్వరి, నాణ్యత విభాగాధిపతి ఆసిఫ్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 22 (అక్షరం న్యూస్):
లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం సెంటినరీకాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, క్లబ్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా హాజరైన జిల్లా మాజీ గవర్నర్ లయన్ డా. విజయ రేకులపల్లి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలిగా డా. శరణ్య యాదవ్, కార్యదర్శిగా కాటం సత్యం, కోశాధికారిగా టి.వి. సురేష్ బాబు, ఉపాధ్యక్షుడిగా బుద్యార్థి బుచ్చన్నతో పాటు వివిధ చైర్‌పర్సన్‌లు తమ బాధ్యతలను స్వీకరించారు.అనంతరం డా. విజయ రేకులపల్లి మాట్లాడుతూ గత పాలకవర్గం సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసిందని ప్రశంసించారు. ఒకే సంవత్సరంలో 165 సేవా కార్యక్రమాలు నిర్వహించి 7,539 మంది లబ్ధిదారులకు సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదే సేవా స్ఫూర్తితో నూతన పాలకవర్గం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గత ఏడాదిలో నేత్రదానం చేసిన 22 మంది నేత్రదాతల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే 14 మంది నూతన సభ్యులను లయన్స్ క్లబ్‌లోకి ఆహ్వానించి సభ్యత్వ పత్రాలను అందించారు.నూతన అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకవర్గం చూపిన సేవా మార్గంలో ముందుకు సాగుతూ విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, మానవతా సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ క్లబ్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ రామకిషన్, రీజనల్ చైర్మన్ కావేటి రాజగోపాల్, జోనల్ చైర్మన్ భాస్కర్ రావు, వేల్పుల రమేష్, లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్‌లు, మహిళా చైర్‌పర్సన్‌లు, సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విదార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలి

- బేగంపేట్ ప్రభుత్వ పాఠశాలలో యాంటీ డ్రగ్స్ పై విదార్థులకు అవగాహన
- ఎస్సై తాడవేని శ్రీనివాస్




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 22 అక్షరం న్యూస్:
విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, బాగా చదువుకొని భవిషత్తు లో గొప్ప స్థాయికి చేరుకోవాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ అన్నారు.సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి బేగంపేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ పై విదార్థులకు అవగాహన కల్పించారు. జీవితాల్లో డ్రగ్స్ ఎలా ప్రభావితం చేస్తాయో చెప్పి వాటికి దూరంగా ఉండాలని, విద్యాసంస్థల్లోకి అటువంటి ప్రభావం పడకుండా చూడాలనీ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై తాడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్ దెబ్బతింటుందని, కేసులతో ఇబ్బందులు పడడమే కాకుండా ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని, సమాజంలో మనకున్న సంబంధాలు మొత్తం కట్ అయిపోతాయని తెలిపారు.డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు.చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు

## బేకరి, రెస్టారెంట్లలో తనిఖీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
శుభ్రత లేని పరిస్థితుల్లో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాలననుసరించి ప్రజారోగ్య విభాగం అధికారులు సోమవారం నగరంలోని వివిధ బేకరీలు,రెస్టారెంట్ లలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా దసరా దావత్ కిచెన్ , అన్ లిమిటెడ్ , బేకర్స్ డిలైట్ షాపులకు రూ 2,000/- చొప్పున జరిమానా విధించారు. ఈ తనిఖీలలో నగర పాలక సంస్థ శానిటరీ ఇన్స్పెక్టర్లు సంపత్ కుమార్ , నాగ భూషణం , వార్డు ఆఫీసర్ రామకృష్ణ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది





- పోలీసులు

రామగుండం, జూన్ 22: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా




వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు సోమవారం మిలీనియం హాల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచ్దేవా పాఠశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వ్యక్తులు శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటారని వివరించారు. ముఖ్యంగా విద్యార్థి దశలో చెడు స్నేహాలు, తప్పుడు ప్రచారాలు, సోషల్ మీడియా ప్రభావంతో కొందరు మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని, అలాంటి పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఏసీపీ రమేష్, సీఐ కృష్ణ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, సతీష్ రామగుండం ఎస్ఐలు విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు, సమాజం కూడా తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై దృష్టి సారించి క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యకలాపాల వైపు మక్కువ పెంచుకోవాలని సూచించారు.అలాగే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వంటి అంశాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాలేయ మార్పిడి కోసం చిన్నారి విరాట్‌కు రూ.15 వేల ఆర్థిక సాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:
విల్సన్ వ్యాధి కారణంగా దీర్ఘకాలిక కాలేయ వ్యాధితో బాధపడుతున్న 8 సంవత్సరాల చిన్నారి మనాల విరాట్ వైద్య చికిత్స కోసం శ్రీ భగవతీ హెల్పింగ్ క్లబ్ సభ్యులు రూ.15,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.చిన్నారి విరాట్ ప్రాణాలను కాపాడేందుకు అత్యవసరంగా కాలేయ మార్పిడి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు తెలిపారు. ఈ శస్త్రచికిత్సకు సుమారు రూ.25 లక్షల వరకు ఖర్చు అవుతుందని, అయితే విరాట్ తల్లిదండ్రులు మనాల తిరుమలేశ్, స్వప్న నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో చిన్నారికి అండగా నిలిచిన శ్రీ భగవతీ హెల్పింగ్ క్లబ్ సభ్యులు తమ వంతు సహాయంగా రూ.15 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, దాతృత్వ హృదయం కలిగిన ప్రజలు ముందుకు వచ్చి విరాట్ చికిత్సకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి రూపాయి చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు తోడ్పడుతుందని తెలిపారు.కార్యక్రమంలో కంకటి రవి గౌడ్, బత్తిని శేఖర్, పైడ సాయి, మడుపు విజయ్, పొరండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.సహాయం చేయదలిచిన దాతలు చిన్నారి తల్లి మనాల స్వప్న ఫోన్‌పే నంబర్ 9603454663 ద్వారా నేరుగా విరాళాలు పంపవచ్చని కుటుంబ సభ్యులు కోరారు.

## 2025-26సంవత్సరం వాస్తవ లాభాలను ప్రకటించి లాభాలలో 35% వాటా చెల్లించాలని గోదావరిలోయ బొగ్గు ఘని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యూ )డిమాండ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్



గోదావరిఖని లోని ఐ ఎఫ్ టి యూ కార్యాలయం లో సోమవారం అర్జీవన్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్యఅతిధి గా గోదావరిలోయ బొగ్గుఘని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యూ )రీజీయన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు సంబోజి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.....2025-26ఆర్థిక సంవత్సరం ముగిసి మూడు నెలలు గడిసిన ఇప్పటి వరకు వాస్తవ లాభాలను ప్రకటించకుండా సింగరేణి యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వం చోద్యం చూస్తున్నాయని అన్నారు.సింగరేణి పిల్లలు స్కూల్ పీజులు కాలేజీ పీజులు. బుక్స్ కొనడానికి డబ్బులు అవసరమని లాభాల డబ్బులు ఇస్తే కార్మికుల అవసరాలకు ఉపయోగ పడుతాయాని వెంటనే సింగరేణి యాజమాన్యం చోరువ తీసుకొని వాస్తవ లాభాలను ప్రకటించి వచ్చిన లాభాలలో 35%వాటా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షం లో ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని యాజమాన్యం ను డిమాండ్ చేశారు. అట్లాగే గెలిచిన గుర్తింపు సంఘం ఏ ఐ టి యు సి ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి కనీసం లాబాలా వాటా పైన నోరు విప్పడం లేదని, నిమ్మకు నీరెత్తి నట్లు గా వ్యవహారిస్తున్నారని వారి వ్యవహార శైలి మార్చుకోవాలని వారు హితవు పలికారు, వెంటనే యాజమాన్యం తో చర్చించి లాబాలా వాటాను వెంటనే ఇప్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో రీజీయన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఎస్. ప్రసాద్ డివిజన్ కార్యదర్శి చింతల శేఖర్. ఐ ఎఫ్ టి యునాయకులు పోగుల శేఖర్.ప్రవీణ్. ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంతంలో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు సోనీ బాలా దేవి





జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్, యువజన సేవల కమిషనర్ అకోయిజం సోనీ బాలా దేవి ఆదివారం సింగరేణి ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, క్రీడా శిక్షకులు, క్రీడా శాఖ అధికారులతో సమావేశమైన ఆమె గ్రామాలు, పట్టణాలు, సింగరేణి బొగ్గు గని ప్రాంతాల్లో క్రీడలను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రామగుండంలోని సింగరేణి అతిథి గృహం ప్రాంగణంలో పారిజాత మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సింగరేణి అటవీ విభాగం చేపడుతున్న హరితహారం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (అటవీ) భానోత్ కర్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు, క్రీడా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని, యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సోనీ బాలా దేవి పేర్కొన్నారు.

## ఆపద సమయంలో గర్భిణికి రక్తదానం చేసిన యువకులు



జ్యోతినగర్, జూన్ 22: రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్‌లోని పీకే రామయ్య కాలనీకి చెందిన గర్భిణి ఆర్పి నాయక్‌కు ఆపద సమయంలో ఇద్దరు యువకులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆర్పి నాయక్‌ను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు అత్యవసరంగా రక్తం అవసరమని సూచించారు. ఈ విషయం తెలుసుకున్న 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ--మల్లేష్ వెంటనే స్పందించి రక్తదాతలను సమీకరించారు. కటుకు వినయ్ బృందానికి చెందిన ఆరేపల్లి సూర్యప్రకాశ్, జూల వినయ్ ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందడంతో గర్భిణికి చికిత్స కొనసాగుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆపద సమయంలో సహాయం చేసిన రక్తదాతలు ఆరేపల్లి సూర్యప్రకాశ్, జూల వినయ్‌లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహాయాన్ని జీవితాంతం మరువలేమని భావోద్వేగానికి గురయ్యారు

## వంగర పాఠశాలల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

- **విద్యార్థులు యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా మారాలి: ఎస్సై దివ్య**



వానువకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 22/అక్షరం న్యూస్:- డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని వంగర ఎస్సై దివ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డ్రగ్ ఫ్రీ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పి.వి.ఆర్. రెసిడెన్షియల్ పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్ వంటి సామాజిక దురలవాట్లను అరికట్టడంలో విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించి యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా ముందుండాలని సూచించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ పోలీస్ శాఖ, ఈగల్ ఫోర్స్ చేపడుతున్న చర్యలను వివరించారు. అనంతరం విద్యార్థులందరితో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వారు నిర్భయంగా, అనామకంగా పోలీసులకు అందించాలని సూచిస్తూ టోల్ ఫ్రీ నంబర్ 1908, వాట్సాప్ నంబర్ 8712671111లను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోదీ సుపరిపాలనకు గుర్తుగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ





జ్యోతి నగర్ ఎన్టిపసి, జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మూడు పర్యాయాలుగా (12 సంవత్సరాలు) దేశానికి అందిస్తున్న సుపరిపాలనను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.

బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సూచనల మేరకు జనగామ మండల పరిధిలోని 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో ఈ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ యోజన, పీఎం ఆవాస్ యోజన, జన్ ధన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, అయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్ మిషన్, వందే భారత్ రైళ్లు, ఉచిత రేషన్ బియ్యం వంటి పథకాలు దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసి వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తడగొండ నర్సయ్య, మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, బియ్యాల మహేందర్, బండారి శ్యామ్, కొట్టే నరేష్, జక్కన బాలు, శిలారపు కల్యాణ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలో జాతీయ మెగాలోక్

# అదాలత్‌లో మొత్తం 6,545 కేసుల పరిష్కారం

- **83 సైబర్ నేర కేసుల్లో బాధితులకు రూ.73,67,714 తిరిగి అందజేత**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తేదీ 20-06-2026న నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదై దర్యాప్తులో ఉన్న, అలాగే కోర్టు విచారణలో ఉన్న కాంపౌండబుల్ కేసుల్లో ఐపీసీ కేసులు 637, ప్రత్యేక చట్టాలకు సంబంధించిన (ఎస్-ఎల్ఎల్) కేసులు 46 పరిష్కరించబడ్డాయి.

ఈ-పెట్టి కేసులు -- 3,097

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు -- 2,809

విపత్తు నిర్వహణ చట్టానికి సంబంధించిన ఈ-పెట్టి కేసులు -- 02

ఈ విధంగా మొత్తం 6,545 కేసులు పరిష్కరించబడ్డాయి.

83 సైబర్ నేర కేసుల్లో బాధితులకు రూ.73,67,714 తిరిగి అందజేత

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 76 సైబర్ నేర కేసుల్లో బాధితులకు రూ.27,35,072 తిరిగి అందజేయబడింది.

సీసీపీఎస్ పోలీస్ స్టేషన్, రామగుండంలో నమోదైన 07 కేసుల్లో బాధితులకు రూ.46,32,647 తిరిగి అందజేయబడిందని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు,ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కరించబడినట్లు తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారంతో ప్రజలకు సమయం, ధనం ఆదా అయ్యాయని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేసుల పరిష్కారానికి సహకరించారని తెలిపారు. పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఈ విజయవంతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. గత 15 రోజులుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు,కోర్టు సిబ్బంది కేసుల్లో ఉన్న పక్షాలను స్వయంగా కలిసి, రాజీ మార్గమే ఉత్తమ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని అవగాహన కల్పించడంతో నిర్దేశించిన లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించగలిగామని తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించిన అధికారులు,కృషి చేసిన సిబ్బందికి త్వరలో రివార్డులు అందజేస్తామని తెలిపారు. అలాగే, కమిషనరేట్‌లో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవా సంస్థలకు పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కోర్టు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# నైపుణ్యం,సామర్థ్యం మెరుగుపడతాయి



- **రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్







రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు. గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందికి కమిషనరేట్ స్థాయి మూడవ పోలీస్ డ్యూటీ మీట్--2026 కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లకు చెందిన అధికారులు, సిబ్బందికి కంప్యూటర్,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు, యాంటీ-సబోటేజ్ తనిఖీలు,కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని, అనంతరం జాతీయ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే అవకాశమూ ఉంటుందని తెలిపారు. శాస్త్రీయ దర్యాప్తు,వేలిముద్రల విశ్లేషణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి,కేసుల దర్యాప్తులో మెళకువలను నేర్చుకోవడానికి, పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసుల పరిష్కారానికి అవసరమైన ఆలోచనలను పరస్పరం పంచుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు, సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి జోన్,రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో జరిగే పోలీస్ డ్యూటీ మీట్‌లలో పాల్గొనే అవకాశం లభిస్తుందని,వివిధ ప్రాంతాల పోలీసు అధికారుల మధ్య పరస్పర సహకారం, ప్రోత్సాహం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రతిభను



ప్రదర్శించాలని, ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరఫున,రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్‌కు, కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్,అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్,ఏఓ శ్రీనివాస్,ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సీఐలు,ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై దండెత్తిన పోలీసులు.. 'యాంటీ డ్రగ్స్ సోల్జర్'గా విద్యార్థుల ప్రతిజ్ఞ..



సూర్యాపేట /నేరేడుచర్ల /జూన్ 22(అక్షరం న్యూస్ )

అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం జూన్ 26 సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాల నందు పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి డ్రగ్స్ నిర్మూలన, గంజాయి నిర్మూలన పట్ల విద్యార్థులను చైతన్యవంతం చేశాం అని ఎస్ఐ తెలిపినారు. మాదకద్రవ్యాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం జూన్ 26 సందర్భంగా మండల పరిధిలో వారం రోజులపాటు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థి దశ నుంచే గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసే వ్యసనాల బారిన పడకూడదని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా లేదా రవాణా చేసినా చట్టపరంగా ఎదురయ్యే కఠినమైన శిక్షలను హెచ్చరించారు. విద్యార్థులు కేవలం చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100, 112 కు, తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1908 కి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని తెలిపారు. మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ప్రత్యేక ఆకర్షణగా యాంటీ డ్రగ్స్ సోల్జర్ సెల్ఫీ స్టిక్.. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో యాంటీ డ్రగ్ సోల్జర్ సెల్ఫీ స్టిక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు మేము సైతం మాదాకద్రవ్యాల నిర్మూలన సైనికులుగా ఉంటామని సెల్ఫీ స్టిక్ వద్ద ఫోటోలు దిగి పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎవీ), ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్

- యెల్ల బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే రు.1లక్ష కోట్లకు పైగా రైతులకు అందించింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రమే అన్నారుబి రైతులకు అధికారం లో కి రాగానే రుణ మాఫీ చేస్తాం అని మాట ఇచ్చిన ప్రకారం రు.2లక్షల వరకు రుణమాఫీ చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారుమీ హయం లో రైతుల కోసం వచ్చిన ట్రాక్టర్ లను అమ్ముకున్న మీరు ఆ రోజు వరి వేస్తే ఉరి అన్న మీరు మీ పాలనలో రైతులకు బేడీలు వేసిన మీరు ఈ రోజు రైతుల గురించి మాట్లాడటం సిగ్గు చేటు అన్నారుకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ లో పని ముట్లు అందిస్తున్నాం అన్నారు. రైతులకు లాభ దాయకమైన పంటల కోసం కూడా అవసరమైన సబ్సిడీ ఇస్తున్న ఘనత మాది అన్నారుబిప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పని చేస్తుందన్నారు. రైతు భాందవుడు రేవంత్ రెడ్డి పైన అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ రంజాన్ నరేష్ గోపాలపల్లి ఉపసర్పంచ్ వేణు సీనియర్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మిడిదొడ్డి బాను,మామిండ్ల ఆంజనేయులు భాను బండారి సాయి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## మనస్థాపనతో ఉరివేసుకొని వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -22(అక్షరం న్యూస్ )

అప్పుల బాద ఎలా తీర్చాలో అని మానసికంగా బాధపడుతూ ఓ వ్యక్తి మనస్థాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ముస్తాబాద్ మండలంలోని బంధన్ కల్ గ్రామంలో అదివారం చోటుచేసుకుందిపోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని బంధన్ కల్ గ్రామానికి చెందిన బాలసాని బాల్ రాజు (40) తమ గ్రామంలో తన భార్య కు నాలుగు సంవత్సరాలక్రితం క్యాన్సర్ రాగ చికిత్స కోసం రు 10లక్షల వరకు అప్పుల పాలయ్యడు, చేసిన అప్పులు ఎలా తీర్చాలో మానసికంగా బాధపడుతూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. కాగా ఆదివారం సాయంత్రం ఇంటి నుండి వెళ్లి . ఊరు చివరన ఉన్న రావి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు .మృతుడి అల్లుడు గడ్డం సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై జ్యోతి తెలిపారు

## ఎన్‌టీపీసీ రామగుండం సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ముగిసిన కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం







జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఎన్‌టీపీసీ రామగుండం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రెండు నెలల సర్టిఫైడ్ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. సాయి సేవా సమితి సమీపంలోని వృత్తి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ముగింపు వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఎంఎస్ సీనియర్ సభ్యులు, అధ్యాపకులు, సీఎస్ఆర్ ప్రతినిధులు, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక యువతలో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఎన్‌టీపీసీ రామగుండం సీఎస్ఆర్ విభాగం, దీప్తి మహిళా సమితి సంయుక్తంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇందులో డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ (డీసీఏ), డిప్లొమా ఇన్ కంప్యూటరైజ్డ్ ట్యాలీ విత్ జీఎస్‌టీ కోర్సుల్లో శిక్షణ అందించి విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీమతి రాఖీ సమంత, శిక్షణార్థుల కృషిని అభినందిస్తూ, కార్యక్రమం ద్వారా పొందిన జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ ఉపాధి శాఖ నుంచి ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత సాధికారత, నైపుణ్యాభివృద్ధి, సమాజాభివృద్ధి లక్ష్యాల సాధనకు ఎన్‌టీపీసీ రామగుండం సీఎస్ఆర్ కార్యక్రమాలు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.






## విద్యా మాఫియాలకు అధికారుల అండదండలా?..

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి.
- అనుమతులు లేని ఆలివ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను వెంటనే సీజ్ చేయాలి.

సూర్యాపేట టౌన్ జూన్ 22(అక్షరం న్యూస్ ):-

అనుమతులు లేని విద్యాసంస్థల పై జిల్లా జాయింట్ కలెక్టర్ హరి సింగ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఒక విద్యాసంస్థ బహిరంగంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ వందలాది మంది విద్యార్థులను చేర్చుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరి కారణంగానే జిల్లాలో విద్యా మాఫియాలు రెచ్చిపోతూ తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని ఆరోపించారు.కనీస ప్రమాణాలు, సరైన భవన భద్రత, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకుండానే ఆకర్షణీయ ప్రకటనలతో అడ్మిషన్లు చేపట్టి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడం బహిరంగ విద్యా దోపిడీ కాదా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి విద్యను వ్యాపార వస్తువుగా మార్చిన యాజమాన్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. అక్రమంగా నడుస్తున్న ఈ పాఠశాలపై ఇప్పటి వరకు చర్యలు లేకపోవడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. అనుమతులు లేని విద్యాసంస్థలు కొనసాగుతుంటే విద్యాశాఖ తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్టా? లేక విద్యా మాఫియాల ఒత్తిళ్లకు తలొగ్గిందా? అని నిలదీశారు.జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక విచారణ కమిటీని నియమించి ఆలివ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు సంబంధించిన అన్ని అనుమతులు, భవన భద్రత, ఫీజుల వసూళ్లు, విద్యా ప్రమాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అక్రమాలు నిర్ధారణ అయితే వెంటనే పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు తో చెలగాటమాడే విద్యా మాఫియాలను, వారికి అండగా నిలిచే అధికారులను పి.డి.ఎస్.యు ఉపేక్షించదని హెచ్చరించారు. అధికారులు స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అక్రమ విద్యాసంస్థల మూసివేత వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు ప్రవీణ్, రవి, సాయి మహేష్ ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## అక్షరం" కథనమే నిజమైంది

- దళిత సామాజిక వర్గాన్ని వరించిన మండల అధ్యక్ష పదవి
- దళిత నాయకుడికి కాంగ్రెస్ మండల పగ్గాలు

కరీంనగర్/చిగురు మామిడి, జూన్ 22 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. "అక్షరం" దినపత్రిక ముందుగానే వెల్లడించినట్లుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని దళిత సామాజిక వర్గానికి కేటాయిస్తూ అందే సురేష్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కొద్ది రోజులుగా చిగురుమామిడి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎవరికి దక్కనుందనే అంశంపై పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో "అక్షరం" దినపత్రిక "కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి పై ఉత్కంఠ" శీర్షికతో ప్రత్యేక కథనాన్ని ప్రచురించి, పార్టీ అధిష్ఠానం సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ దళిత సామాజిక వర్గానికి అధ్యక్ష పదవిని కేటాయించే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. అలాగే దళిత నాయకుడు అందే సురేష్ పేరు అధ్యక్ష పదవి రేసులో ముందంజలో ఉందని స్పష్టంగా వెల్లడించింది. తాజాగా టీపీసీసీ విడుదల చేసిన నియామక ఉత్తర్వులతో "అక్షరం" దినపత్రిక కథనం అక్షరాలా నిజమైంది. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న అందే సురేష్‌కు మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ నాయకులు,



కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొంటున్నారు.

నియామకంపై స్పందించిన అందే సురేష్ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు జిల్లా, నియోజకవర్గ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను గ్రామ గ్రామానికీ తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు.చిగురుమామిడి మండలంలో కాంగ్రెస్ పార్టీని సామాజిక సమతుల్యతతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతోనే ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలుఅభిప్రాయపడుతున్నాయి. అందే సురేష్ నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్ష పదవిపై ఉత్కంఠ

కష్టకాలంలో తోడున్నవారికి గుర్తింపు లభిస్తుందా?

అధ్యక్ష పీఠంపై దళిత నేతల దృష్టి

చిగురుమామిడి రాజకీయాల్లో దళిత ప్రతినిధ్యం హాట్ టాపిక్

చిగురుమామిడి/ఏప్రిల్ 22: (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల రాజకీయాల్లో ...స్తుతం ఒక ముఖ్యమైన చర్చ సాగుతోంది. ...శాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో ...నిచేస్తున్న దళిత సామాజిక వర్గానికి ఈసారి ...గిన గుర్తింపు దక్కాలనే డిమాండ్ బలంగా ...నిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీ ...ష్టకాలాల్లో ఉన్నప్పుడు కూడా కొంతమంది ...యకులు పార్టీని విడిచిపెట్టకుండా తమ ...జాలపై మోసి నిలబెట్టిన విషయం తెలిసిందే. ...ామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ...ర్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వారు ఇప్పటికీ అదే నిబద్ధతతో పనిచేస్తున్నా... ...ర్టీ అధికారంలోకి రావడానికి కూడా ఈ వర్గం నాయకులు, కార్యకర్తలు గణనీయ... ...షి చేశారు. అయితే ఇప్పటి వరకు మండల అధ్యక్ష పదవి ప్రధానంగా బీసీ, ...ర్గాలకే పరిమితమైందనే అభిప్రాయం ఉంది. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ పో... ...షయంలో కూడా బీసీ, ఓసీ, రెడ్డి వర్గాలకు మాత్రమే ప్రాధాన్యం దక్కిందని ... ...యకులు వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ... ...ళితులకు గణనీయమైన నామినేటెడ్ పదవులు దక్కకపోవడం అసంతృ... ...రితీస్తోంది. ఇతర పార్టీలను పరిశీలిస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వ...

## బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని కి కేటీఆర్ ఆర్థిక సాయం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -22(అక్షరం న్యూస్ )

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేదలపై ఉన్న మమకారాన్ని మరోసారి చాటుకున్నారుముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన లక్ష్మి ప్రసన్న ఇటీవల బాసర ట్రిపుల్ ఐటి లో సీటు సాధించింది.తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువు కొనసాగించేందుకు ఆర్థిక సాయం అందించాలని కేటీఆర్ ను చరవాణి లో మెసేజ్ ద్వారా కోరింది.వెంటనే ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న చదువు, భవిష్యత్తు ప్రణాళికల గురించి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు.ఇతర ఖర్చులు పుస్తకాల కోసం రు. 20,000వేల రూపాయల ఆర్థిక సాయం పంపగా స్థానిక బీ ఆర్ ఎస్ శ్రేణులు అందచేసారు . మళ్ళీ ఆమె పై చదువులకు సాయం అందచేస్తా అని భరోసా కల్పించారు దిగ్విజయంగా చదువు పూర్తి చేసుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ బిడ్డ చదువుకు మంత్రి కేటీఆర్ ఆర్థిక సహాయం అందించడం పట్ల ప్రసన్న కుటుంబం, బీ ఆర్ ఎస్ శ్రేణులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది. ప్రస్తుతం ప్రసన్న ఐ ఐఐటీ బాసర లో సీటు సాధించింది. ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, అవునుర్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నల పద్మ రెడ్డి, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ పద్మ రెడ్డి, పార్టీ నాయకులు దాసరి విశ్వనాథం,ముస్తాబాద్ మండల రెడ్డి సంఘము అధ్యక్షులు కుంబాల మల్లారెడ్డి పొన్నల సతీష్, పార్టీ నాయకులు యూత్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల లక్ష్యం

- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, బాధితులకు తక్షణ భరోసా కల్పించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు.బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడైనా సీపీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, ఆపదలో ఉన్న వారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి పలు ఫిర్యాదులు అందాయి.వీటిపై వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్, సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల వివరాలను తెలుసుకున్నారు.చట్ట పరిధిలో ఉన్న ప్రతి ఫిర్యాదుపై ఎలాంటి జాప్యం లేకుండా, పూర్తి పారదర్శకతతో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో అత్యంత సున్నితంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

- **రైతు పక్షపాతి కాంగ్రెస్**
- **కాంగ్రెస్ యెల్ల బాల్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే రు.1లక్ష కోట్లకు పైగా రైతులకు అందించింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రమే అన్నారుబి రైతులకు అధికారం లో కి రాగానే రుణ మాఫీ చేస్తాం అని మాట ఇచ్చిన ప్రకారం రు.2లక్షల వరకు రుణమాఫీ చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారుమీ హయం లో రైతుల కోసం వచ్చిన ట్రాక్టర్ లను అమ్ముకున్న మీరు ఆ రోజు వరి వేస్తే ఉరి అన్న మీరు మీ పాలనలో రైతులకు బేడీలు వేసిన మీరు ఈ రోజు రైతుల గురించి మాట్లాడటం సిగ్గు చేటు అన్నారుకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ లో పని ముట్లు అందిస్తున్నాం అన్నారు. రైతులకు లాభ దాయకమైన పంటల కోసం కూడా అవసరమైన సబ్సిడీ ఇస్తున్న ఘనత మాది అన్నారుబిప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పని చేస్తుందన్నారు. రైతు భాందవుడు రేవంత్ రెడ్డి పైన అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ రంజాన్ నరేష్ గోపాలపల్లి ఉపసర్పంచ్ వేణు సీనియర్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మిడిదొడ్డి బాను,మామిండ్ల ఆంజనేయులు భాను బండారి సాయి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఏ లాయర్ మీదైనా ఈగ వాలినా సహించే ప్రసక్తి లేదు....

- **న్యాయవాదుల రక్షణ చట్టం చారిత్రాత్మకం**
- **ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.**



సూర్యాపేటటౌన్ జూన్ 22(అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో న్యాయవాదుల రక్షణ చట్టం ఒక మైలురాయి అని, దీనిని పాస్ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సూర్యాపేటలో న్యాయవాదులు పార్టీలకతీతంగా ముక్తకంఠంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మురిసెట్టి నివేదిత లక్షాది లు హాజరై మాట్లాడుతూ సాధారణంగా న్యాయవాదులు ఒక వర్కింగ్ డే రోజున ఇంత పెద్ద సంఖ్యలో హాజరు కావడం చాలా కష్టమని, కానీ ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క న్యాయవాదికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఈ హామీని, అధికారంలోకి వచ్చిన తర్వాత తూచా తప్పకుండా అమలు చేసి చట్టాన్ని తీసుకురావడం కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. దేశంలోనే రాజస్థాన్, కర్ణాటక తర్వాత మూడోసారి తెలంగాణలోనే ఈ చట్టాన్ని తీసుకువచ్చారంటే, న్యాయవాదులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. న్యాయవ్యవస్థలో న్యాయవాదులు పిల్లర్ల వంటి వారని, పిల్లర్లు లేకపోతే ఏ బిల్డింగ్ నిలబడదన్నారు. గతంలో తన తండ్రి స్వర్గీయ దామోదర్ రెడ్డి గారు కూడా ఎల్లప్పుడూ న్యాయవాదుల పక్షాన నిలబడి పోరాటం చేశారని, ఏ సమస్య వచ్చినా న్యాయవాదులతో భుజం భుజం కలిపి నిలబడ్డారని గుర్తుచేసుకున్నారు. సూర్యాపేటలో ఒక పెద్ద కోర్టు భవన నిర్మాణం కోసం ఇప్పటికే 10 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో అతి త్వరలోనే ఈ భవనానికి శంకుస్థాపన చేసి, ఏడాది లేదా ఏడాదిన్నర కాలంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కొత్త చట్టం అమలులో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, సూర్యాపేటలో ఏ లాయర్ మీదైనా ఈగ వాలినా సహించే ప్రసక్తి లేదని, ఎస్పీ, డీఎస్పీల సహకారంతో న్యాయవాదులకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే, ఈ చట్టాన్ని దేశవ్యాప్తంగా తీసుకువెళ్లేందుకు ఇటీవల పార్లమెంట్ సభ్యులు కుందూరి రఘువీర్ రెడ్డి గారితో కూడా చర్చించానని, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై ప్రస్తావించేందుకు సూర్యాపేట బార్ అసోసియేషన్ వారు ఒక సమగ్రమైన సమ్మరీ డ్రాఫ్ట్ సిద్ధం చేసి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నూక సుదర్శన్ రెడ్డి,ఉమాపతి, వైస్ చైర్మన్ షఫీవుల్లా, తళ్లమళ్ళ హస్సేన్, బొమ్మగాని శ్రీనివాస్, వి.వి. రావు, టేకుపల్లి శ్రీనివాసరావు, మధుబాబు, డప్పు మల్లయ్య, బత్తిని వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి
# కోసం నిరంతరం ఆలోచన చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్

- **సిఎం రెవంత్ రెడ్డి సారధ్యంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ**
- **కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్( వాసు )**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు సామాజిక న్యాయమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆలోచన చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు అసంపెల్లి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు అభివృద్ధి పనుల్లో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆలోచన విధానాలతో... సరికొత్త పథకాలతో ప్రజా సంక్షేమానికి ఎలాంటి డోకా లేకుండా ప్రభుత్వ పాలన నడుస్తుందనేది ఎవరు కూడా కాదనలేరని వాసు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పది సంవత్సరాలు పరిపాలన చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వమని మండిపడ్డారు. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి పాలనలో ప్రజా అభివృద్ధి గాలికి వదిలేసారని, రాష్ట్ర ప్రజలకు మేలు జరిగింది చాలా తక్కువ అని... ఆ కుటుంబానికి న్యాయం జరిగింది ఎక్కువ అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు లేనివిధంగా విద్యాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, ప్రభుత్వ పాఠశాలలో ఇకపై విద్యా బోధన, సౌకర్య అంశాలను అనేక మార్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.గత రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఐటీ, పారిశ్రామిక రంగాల్లో దూసుకుపోతున్నది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సారథ్యంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు.ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ల నాయకత్వం లో నియోజకవర్గాలు అభివృద్ధి లో ముందుకు దూసుకుపోతున్నాయని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పోచంపల్లి రాజిరెడ్డి



- **మల్లారం యువనేతకు పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు..**



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/జూన్ 22/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన సీనియర్ యువ నాయకుడు పోచంపల్లి రాజిరెడ్డి నియమితులయ్యారుహనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.పార్టీ బలోపేతం ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తున్న రాజిరెడ్డి సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తానని పేర్కొన్నారు.రాజిరెడ్డి నియామకంపై మల్లారం గ్రామ ప్రజలు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## భూమిలేని పేదలకు పట్టాలు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- **మండల తహశీల్దార్ కు సీపీఐ వినతిపత్రం ఆందజేత..**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 22/అక్షరం న్యూస్

గత నాలుగేళ్లుగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న భూమిలేని నిరుపేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంతహశీల్దార్ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో సుమారు 500 మంది నిరుపేద కుటుంబాలు నివాస స్థలాలు లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో--58 ప్రకారం క్రమబద్ధీకరణ కోసం వారంతా ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన పేదలందరికీ వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయడంతో పాటు సొంత ఇంటి కలను సాకారం చేసేలా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.పేదల హక్కుల సాధన కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని అర్హులకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్, కొత్తపల్లి గ్రామ కార్యదర్శి బోడ బాలరాజ్, గట్లనర్సింగాపూర్ కార్యదర్శి చుంచు కుమారస్వామి, బొల్లంపల్లి గ్రామ కార్యదర్శి సన్నీల్ల రవి, నాయకులు ఆరేపల్లి పుష్ప, ఆరేపల్లి కొమురయ్య, రాగుల చంద్రయ్య, మార్పు

## కొలనుపాక సోమేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం మంత్రి జూపల్లి కృష్ణారావు



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూన్ 22 / :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలోని ప్రాచీన, చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి కలిసి దర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రివర్యులు, ప్రజాప్రతినిధులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే ఉన్న వీరనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించి ఆ ఆలయానికి పూర్వ వైభవం తీసుకుని రావాలని మంత్రి ని కోరారు. వారు ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆలయ అభివృద్ధి అవసరాలపై అధికారులతో చర్చించారు..దర్శనం అనంతరం నిర్వహించిన సమావేశంలో కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయాన్ని రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాల సుందరీకరణ, రహదారి సౌకర్యాల మెరుగుదల, పార్కింగ్, విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయాలు, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు...

## తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూన్ 22 / :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని బీల్యా నాయక్ తండ ,మాదాపురం ,రుస్తాపురం, రాంపురం, తిరుమలపురం, గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పడే విధంగా మహిళా సంఘం భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు మహిళా సంఘాలు కీలకమని, వారి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ముల్కపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు పట్టు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ యాట పొట్టేళ్లను అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళల సాధికారత, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. మహిళా సంఘాల భవనాలు నిర్మాణం పూర్తయిన తర్వాత సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, గ్రామస్థులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునిత



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూన్ 22 / : ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాసూ) ప్రాంగణంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జైన్ ట్రస్ట్ వారి శ్రీ అజిత్ పార్శ్వ యువ సంఘటన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జైన్ ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆమె విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు. అనంతరం శ్రీమతి గొంగిడి సునిత మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు నోట్ పుస్తకాలు, విద్యా సామగ్రి ఎంతో అవసరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న జైన్ ట్రస్ట్ ప్రతినిధులను ఆమె అభినందించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జైన్ ట్రస్ట్ ప్రతినిధులు, శ్రీ అజిత్ పార్శ్వ యువ సంఘటన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండే కాంగ్రెస్ పార్టీ బలోపేతం





యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూన్ 22 / :ఏఐసీసీ, టిపిసీసీ మరియు డీసీసీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆదేశానుసారం ఆలెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధమల్ల అశోక్ ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. గుండ్ల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా దూసరి మురళీధర్ గౌడ్ మరియు తూర్పు గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బుచ్చిరాములు లను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య నాయకత్వంలో . కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ రాష్ట్రం లో రెండవసారి అధికారంలోకి వస్తుందని (ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్) అభివృద్ధి పనులను సంక్షేమాలను ప్రతి పేదోడికి చేరేలా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కట్టే కొమ్ముల సాగర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు సురేష్ , మండల నాయకులు కంతి నాగరాజు , బుగ్గ నవీన్ , సైదాపురం సురేష్ , అంతే అఖిల్ , మండల ముఖ్య నాయకులు మరియు ఆ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితర అందరూ పాల్గొన్నారు...

## బూడిద బిక్షమయ్య గౌడ్ ను కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

- "రాజ్యాధికార సమరభేరి" ఆహ్వాన పత్రిక అందజేత.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూన్ 22 / : సోమవారం రోజు ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జూలై 5వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయబోతున్న "రాజ్యాధికార సమరభేరి" సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి సభకు రావాలని కోరారు.అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,బీసీ ఉద్యమం నడుస్తున్న తీరుపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్,రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు...

## ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం/అశ్వారావుపేట / జూన్ 22 / అక్షరం న్యూస్ -:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ యాయతి రాజు ఆధ్వర్యంలో సోమవారం యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

### డ్రగ్స్ యువత భవిష్యత్తుకు శాపం

ఈ సందర్భంగా ఎస్ఐ యాయతి రాజు మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల అలవాటు వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు, యువకులు చెడు స్నేహాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు.

### ప్రయాణికులు, ఆటో డ్రైవర్లకు కరపత్రాల పంపిణీ

కార్యక్రమంలో భాగంగా ఆటో స్టాండ్ వద్ద ఉన్న ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, యువతకు కరపత్రాలు పంపిణీ చేసి డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, ఆర్థిక, సామాజిక నష్టాలపై వివరించారు. అలాగే "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి", "మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి" అనే నినాదాలతో అవగాహన కల్పించారు.

### సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలి

అశ్వారావుపేట మండల పరిధిలో డ్రగ్స్ విక్రయాలు, వినియోగం లేదా రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్‌హెచ్‌ఓ యాయతి రాజు కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

## రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలి

- అశ్వారావుపేటలో సిపిఐ ధర్నా.
- ఎరువుల ధరల పెంపుపై రైతుల ఆందోళన.
- ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్.
- నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలని విజ్ఞప్తి.






భద్రాద్రి కొత్తగూడెం/అశ్వారావుపేట / జూన్ 22 / అక్షరం న్యూస్ -:రైతు భరోసా నిధులను ఈ నెల 30వ తేదీలోపు రైతుల ఖాతాల్లో జమ చేయడంతో పాటు రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఐ, అఖిల భారత కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం సమర్పించారు.వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ఎరువుల ధరల పెంపు రైతులపై అదనపు భారం మోపుతోందని నాయకులు పేర్కొన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియా యాప్‌ను రద్దు చేయాలని కోరారు. నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంతో పాటు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని నాయకులు కోరారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా రైతులతో పాటు సామాన్య ప్రజలపై కూడా ఆర్థిక భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే సర్వే నంబర్ 1228లో ప్రభుత్వ భూమిలో గత కొన్నేళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, రైతు సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఈనెల 26న చలో హైదరాబాద్ సదస్సు.
- రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ.




పెద్దపల్లి జిల్లా /పెద్దపల్లి టౌన్ /జూన్ 22/ అక్షరం న్యూస్ -:

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సును దిగ్విజయం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వేంకటేశ్వర్లు రూపొందించిన చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు.అనంతరం పెద్దపల్లి జిల్లా టిపియుఎస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు సింగరేణి,ఎన్టీపీసీ,అల్ట్రాటెక్, ఆర్టీసీ,ఎన్పిడిసిఎల్,జాతీయ బ్యాంకులు,ఎల్ఐసి వంటి పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ సదస్సులో సంఘం ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలపై సమీక్షించడంతో పాటు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై లోతుగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ గౌడ ఆంజనేయులు,ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్,ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ,ప్రాథమిక సభ్యులు ఆడెపు రవికుమార్,బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## మనస్థాపనతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -22(అక్షరం న్యూస్ )

అప్పుల బాద ఎలా తీర్చాలో అని మానసికంగా బాధపడుతూ ఓ వ్యక్తి మనస్థాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ముస్తాబాద్ మండల కేంద్రం లో అదివారం చోటుచేసుకుందిపోలీసుల కథనం ప్రకారం.. ముస్తాబాద్ కు చెందిన బాలసాని బాల్ రాజు (40) తమ గ్రామంలో తన భార్య కు నాలుగు సంవత్సరాలక్రితం క్యాన్సర్ రాగ చికిత్స కోసం రు 10లక్షల వరకు అప్పుల పాలయ్యడు, చేసిన అప్పులు ఎలా తీర్చాలో మానసికంగా బాధపడుతూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. కాగా ఆదివారం సాయంత్రం ఇంటి నుండి వెళ్లి . ఊరు చివరన ఉన్న రావి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు .మృతుడి అల్లుడు గడ్డం సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై జ్యోతి తెలిపారు



## వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజుల రాయితీ కల్పించాలి

• జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి



పెద్దపల్లి జిల్లా /పెద్దపల్లి టౌన్ /జూన్ 22/ అక్షరం న్యూస్ -:
వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 100 % ఫీజు రాయితీ కల్పించాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం, తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న వారందరికీ 100% రాయితీ కల్పించాలని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకొని వెళుతున్న జర్నలిస్టులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని, అలాంటి జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 100% రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా అందించడం జరిగిందని, కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ అవునూరి సంపత్ ,జెఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, జెఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి, అనిల్, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపురంప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్స్" క్లోజ్.".

•బోర్డు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జూన్ 22: విద్యార్థులు లేక ప్రభుత్వ పాఠశాలలు మూత పడుతున్న తరుణంలో.... పాఠశాలలు ప్రారంభమై పది రోజులు కానప్పటికీ.. నూతనంగా 60 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. దీంతో సోమవారం' అడ్మిషన్స్ క్లోజ్..నో అడ్మిషన్స్... బోర్డు ఏర్పాటు చేసిన సంఘటన రఘునాథపల్లి మండలంలో ని ఖిలాషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. ఇంతకు ముందు 2024-25 విద్యా సంవత్సరంలో ఫ్రీ ప్రైమరి నుండి 5వ తరగతి వరకు కేవలం 52 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారు. ఉపాధ్యాయుల కృషితో 2025-26 విద్యా సంవత్సరంలో 133 మంది విద్యార్థులు నూతనంగా అడ్పిషన్లు తీసుకోవడంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 185కు చేరుకుంది దీంతో గత సంవత్సరం కుడా ప్రభుత్వ పాఠశాలలో
"నో అడ్బిషన్స్" బోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొం దిన విషయం విదితమే.. గత సంవత్సరంలో మాదిరిగానే 2026-27 విద్యా సంవత్సరంలో నూతనంగా మరో 60 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించడంతో ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రికార్డు స్థాయిలో 215కు చేరుకుంది. పాఠశాలలో విద్యార్థులు చేరేటట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలేటి యాదవ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పిం చి.. మెప్పించడానికి ఇతనితో పాటు ఇతర ఉపాధ్యాయులు నవీన్ బి.రజిత, జి. రేణుక, రజనిల కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ ఘనత సాధించిన ప్రధానోపాధ్యాయుడు యాదవ రెడ్డిని శభాష్ సార్.. అంటూ పలువురు అభినందించారు. మరికొంత మంది విద్యార్థులు పాఠశాలలో చేరడానికి సిద్ధంగా ఉన్నప్పటికి, ప్రతి తరగతి గదిలో 30 మంది విద్యార్థులు ఉండాలనే ఉద్దేశ్యంతో పాటు ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో సోమవారం పాఠశాలలో అడ్మిషన్లను నిలిపి వేసేందుకు అడ్మిషన్స్ క్లోజ్డ్..నో అడ్మిషన్స్ బోర్డు ఏర్పాటు చేసినట్లు ఎంఇవో రఘునందన్ రెడ్డి తెలిపారు.

## ప్రధాన రోడ్డుపై వారసంత వాహనదారులకు అంతరాయం



ఓదెల/ పెద్దపల్లి జూన్.22(అక్షరం న్యూస్)
ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ప్రతి సోమవారం నిర్వహించే వారసంత ప్రధాన రహదారిపైనే కొనసాగుతుండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంతకు వచ్చే వ్యాపారులు, కొనుగోలుదారులతో రహదారి పూర్తిగా రద్దీగా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సేవల వాహనాలు సైతం సంత రోజున నెమ్మదిగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రద్దీ కారణంగా ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఖాళీ స్థలం అందుబాటులో ఉన్న నేపథ్యంలో వారసంతను అక్కడికి తరలించాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి సంత నిర్వహణకు శాశ్వత ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించి ప్రజల ప్రజా రవాణాకు ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులను తొలగించాలని వాహనా దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రారంభానికి సిద్ధమవుతున్న నూతన తహసిల్దార్ కార్యాలయం



ఓదెల/ పెద్దపల్లి జూన్ 22(అక్షరం న్యూస్)
ఓదెల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ప్రభుత్వం ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ భవనం పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. విశాలమైన గదులు, ప్రజలకు అనుకూలమైన సేవా కేంద్రాలు, పార్కింగ్ సదుపాయాలతో కార్యాలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ప్లాస్టరింగ్, విద్యుత్, నీటి సరఫరా, పరిసరాల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. నూతన భవనం అందుబాటులోకి వస్తే రెవెన్యూ సేవలు ఒకేచోట మరింత సమర్థవంతంగా అందే అవకాశం ఉంది. మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ భవనం త్వరలో ప్రారంభం కానుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో ఈ కార్యాలయం కీలకంగా మారనుందని అధికారులు పేర్కొంటున్నారు.

## మోడీ పాలనకు మద్దతుగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 22(అక్షరం న్యూస్)
బిజెపి అగ్ర నాయకుడు నరేంద్ర మోడీ ప్రధానిగా 12 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి బిజెపి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆదేశాలతో మండలంలోని జీలకుంట గ్రామంలో బీరన్న ఆలయం వద్ద ఓబిసి మోర్చా పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తీగల అశోక్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ భారతదేశానికి ఒక బలమైన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తాను 12 సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఆదేశాలతో మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందని భారతదేశానికి ఒక దిక్సూచిగా ప్రధానమంత్రి పనిచేస్తున్నాడని అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం తద్దేమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చర్లపల్లి రాజు సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ రెడ్డి మరియు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన ఎస్ఐ సనత్ కుమార్ ను కలిసిన బిజెపి నాయకులు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 22(అక్షరం న్యూస్)
పోత్కపల్లి పోలీస్ స్టేషన్కు బదిలీపై నూతనంగా వచ్చిన సనత్ కుమార్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరు పృధ్వీరాజ్ బిజెపి సీనియర్ నాయకులు. పులి కొమురయ్య. సదన్ కుమార్ జీలకుంట. గ్రామానికి చెందిన వార్డు మెంబర్ అగ్గి శ్రీనివాస్ గౌడ్. గొడుగు బిక్షపతి యాదవ్. భాషనవేని సత్యనారాయణ. శ్రీను తో పాటు తదితరులు పాల్గొన్నారు

## గాలివానకు రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షం

ఓదెల/ పెద్దపల్లి జూన్ 22(అక్షరం న్యూస్)
సోమవారం ఓదెల మండలంలోని భారీగా గాలి తో కూడిన వర్షం కురవడంతో రోడ్డుకు అడ్డంగా భారీ వృక్షం పడింది ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగింది స్థానిక వివరాలకు వెళ్తేఓదెల మండలంలోని . కనగర్తి గుండ్లపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం భారీగా గాలితో వర్షం రావడంతో ప్రధాన రోడ్డుపై పెద్ద వృక్షం ప్రధాన రహదారిపై అడ్డంగా కూలింది ప్రయాణికులకు గంటపాటు అంతరాయం ఏర్పడింది దీంతో ఆ మార్గంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధికారులు వెంటనే స్పందిస్తూ చెట్టును తొలగించే చర్యలు చేపట్టి ప్రయాణికులకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు



## ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణకు చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

•ముల్కనూర్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 22/అక్షరం న్యూస్:-
ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని ఉప సర్పంచులు పిలుపునిచ్చారు. సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించడం గ్రామీణ స్థానిక సంస్థల వ్యవస్థను బలహీనపరిచే చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, ఉప సర్పంచులకు చెక్ పవర్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప సర్పంచులకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు నెలకు రూ.3,000 చొప్పున గౌరవ వేతనం అందించాలని కోరారు. గ్రామ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నెల 25న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాతో పాటు మండలంలోని ఉప సర్పంచులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 22: ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ పాఠ్య పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎంఆర్పీ కో-ఆర్డినేటర్ సమ్మయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనస్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడంతో పాటు అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలలో జురుగుతున్న దోపిడిని అరికట్టడానికి సంబంధిత అదికారులు తనిఖీలు నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు పస్తం పృథ్వీరాజ్, సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, కందుకూరి మల్లేషం. వేల్పుల ప్రవీణ్, పసుల డానియేలు, తూడి వేణు, రోహిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి రైతు వేదికల్లో విత్తన మేళా



జనగామజిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )22:నేటినుండి రైతు వేదికల్లో విత్తన మేళా
రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం కోసం జూన్ 23 నుంచి 30 వరకు జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోనీ తెలిపారు. సన్న రకాల వరి విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వినియోగం పై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొంటూ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు

## వేసవి కదా అని కూల్ డ్రింక్స్‌ను అధికంగా తాగుతున్నారా..

• **అయితే ఏం జరుగుతుందో తెలుసా..**

వేసవి వేడి ప్రజలకు చల్లటి పానీయాలను తాగాలనే కోరిక కలిగిస్తుంది. ముఖ్యంగా తీపి రుచి, గ్యాస్ కలిగిన సాఫ్ట్ డ్రింక్స్ తాగడం ద్వారా వెంటనే దాహం తగ్గినట్లు అనిపిస్తుంది. అందుకే వేసవిలో సాఫ్ట్ డ్రింక్స్ వినియోగం గణనీయంగా పెరుగుతుంది. అయితే వీటిలో ఉండే అధిక చక్కెర, కెఫీన్ వంటి పదార్థాలు అలవాటుగా మారే ప్రమాదం ఉంది. పరిశోధనల ప్రకారం, ఈ పానీయాలను తరచుగా తీసుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సాఫ్ట్ డ్రింక్స్‌లో ఉండే అధిక ఫ్రక్టోజ్ శరీరంలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు దారితీస్తుంది. ఇది టైప్-2 డయాబెటిస్‌కు ముందస్తు సంకేతంగా పరిగణించబడుతుంది. అదనంగా, అధిక చక్కెర లివర్‌లో కొవ్వుగా మారి నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యను కలిగించే అవకాశం ఉంది. దంతాల ఆరోగ్యంపైనా ఇవి ప్రతికూల ప్రభావం చూపుతాయి. సోడాలో ఉండే ఫాస్ఫారిక్, కార్బోనిక్ యాసిడ్లు దంతాల పైపొరను దెబ్బతీసి దంతాలు పుచ్చిపోవడానికి కారణమవుతాయి. అలాగే ఇవి కాల్షియం శోషణను తగ్గించి ఎముకలను బలహీనపరచి ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని పెంచుతాయి.

### అనేక విధాలుగా ప్రభావం..

సాఫ్ట్ డ్రింక్స్‌లో పోషక విలువలు చాలా తక్కువగా ఉంటాయి. ఇవి కేవలం ఎంప్టీ కాలరీలు మాత్రమే ఇస్తాయి.

# నేటి నుంచి విత్తన మేళా

- వారం రోజుల పాటు రైతు వేదికల్లో అందుబాటులో విత్తనాలు..
- నానో యూరియా నానో డీఏపీ కూడా అందుబాటులో
- మండల వ్యవసాయ అధికారి పద్మ..



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ జూన్22/అక్షరం న్యూస్:-

వానకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతున్న మండల రైతాంగానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. మంగళవారం నుండి వారం రోజుల పాటు భీమదేవరపల్లిమండలంలోని అన్ని రైతు వేదికల వద్ద విత్తన మేళాను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా, నాణ్యమైన విత్తనాలను స్థానికంగానే అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన అన్ని రకాల సన్న బియ్యం విత్తనాలు, పప్పు దినుసులు, కూరగాయల విత్తనాలను ఈ మేళాలో అందుబాటులో ఉంచనున్నారు. రైతులకు ఎలాంటి కొరత లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గుర్తింపు పొందిన ప్రైవేట్ డీలర్ల భాగస్వామ్యంతో వీటిని విక్రయించనున్నారు. ఈ విత్తన మేళాలో కేవలం విత్తనాలే కాకుండా ఆధునిక వ్యవసాయ పద్ధతులకు ఉపయోగపడే నానో యూరియా, నానో డీఏపీ లను కూడా రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు ఈ నానో ఎరువులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

# రైతులు కెనాల్ దాటే ఇబ్బందులను తొలగించాలి

- గ్రంధాలయ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపిన గబ్బెట రైతులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 22: మండలంలోని గబ్బెట గ్రామంలో కెనాల్ కు అటు వైపున ఉన్న వ్యవసాయ భూమ లకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న రైతుల కోసం కెనాల్ పై వెంటనే పైపులు వేసి వారి ఇబ్బందులను తొలగించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు సంబంధిత కాంట్రాక్టర్ ను సోమవారం ఆదేశించారు. కెనాల్ దాటి వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గబ్బెట రైతులు రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన అతను వెంటనే గబ్బెట కెనాల్ ను సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకోని సంబంధిత కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి పిలిపించుకొని, రైతులు కెనాల్ దాటి వెళ్లడానికి అవసరమైన పైపులను వేసి వారి ఇబ్బందులను తొలగించాలని ఆదేశించారు. రెండు రోజులలో పైపులు వేసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిస్తానని కాంట్రాక్టర్ తెలిపారు. దీంతో సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకున్న రాంబాబుకు రైతులు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్, వడ్లకొండ శివప్రసాద్, తాళ్లపల్లి అశోక్, మహేష్, జెట్టబోయిన సమ్మయ్య, పెండల సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి పూట తినే సమయాన్ని కాస్త మారిస్తే చాలు..

- **ఎంతో మేలు జరుగుతుంది.. వెల్లడించిన సైంటిస్టులు..**

రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ప్రస్తుతం చాలా సాధారణ సమస్యలుగా మారాయి. World Health Organization (WHO) ప్రకారం, 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా 30-79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న సుమారు 1.4 బిలియన్ మంది హైపర్‌టెన్షన్ తో బాధపడుతున్నారని వెల్లడైంది. అలాగే 2022లో దాదాపు 830 మిలియన్ మంది డయాబెటిస్ తో జీవిస్తున్నారని తేలింది. కాబట్టి ఈ రెండు సమస్యలను నియంత్రించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఇటీవల చేపట్టిన ఓ కొత్త అధ్యయనం ప్రకారం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తినడం ఆపితే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉంది. ఈ అధ్యయనం Northwestern University పరిశోధకులు నిర్వహించి, Arteriosclerosis, Thrombosis, and Vascular Biology అనే జర్నల్‌లో ప్రచురించారు.

### కేవలం తినే సమయాన్ని మారిస్తే చాలు..

శరీరం సర్కేడియన్ రిథమ్ అనే సహజ జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాలి. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం జరుగుతుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపమని, లైట్లు తగ్గించాలని, రాత్రి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. కేలరీలు తగ్గించకుండా కేవలం తినే సమయాన్ని మార్చడం ద్వారా గుండె, మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధ్య వయస్సు, వృద్ధులలో ఇది ఎక్కువ ప్రయోజనం చూపించింది. శరీరంలోని సహజ నిద్ర-జాగరణ రిథమ్‌కు అనుగుణంగా ఉపవాస సమయాన్ని అమలు చేస్తే గుండె, మెటబాలిజం, నిద్ర మధ్య సమన్వయం మెరుగుపడి గుండె ఆరోగ్యం కూడా రక్షించబడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

### రక్తపోటు, హార్ట్ రేట్‌లలో మెరుగుదల..

ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేలా చేశారు. వీరికి డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా ఉంది. వీరిని రెండు గ్రూపులుగా విభజించి ఈ పరిశోధనలు చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం





- మహేందర్ గౌడ్ మాచిడి అధ్యక్షుడిగా, పైడ సాయి కుమార్ కార్యదర్శిగా, శ్రీకాంత్ గౌడ్ కొండా కోశాధికారిగా ప్రమాణ స్వీకారం

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సాయంత్రం లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320-జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా లయన్ మహేందర్ గౌడ్ మాచిడి, కార్యదర్శిగా లయన్ పైడ సాయి కుమార్, కోశాధికారిగా లయన్ శ్రీకాంత్ గౌడ్ కొండా బాధ్యతలు స్వీకరించారు.ముఖ్య అతిథిగా హాజరైన పీడీజీ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ శతాబ్ది క్లబ్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు కోరారు. లయన్స్ సంస్థలు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. ఇన్‌స్టాలేషన్ అధికారిగా లయన్ డాక్టర్ ఆర్. విజయ, ఇండక్షన్ అధికారిగా లయన్ మేడిశెట్టి గంగాధర్ వ్యవహరించి నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు.విశిష్ట అతిథులుగా లయన్ కాజాపురం జయప్రద రాజేందర్, మాచిడి రాజు గౌడ్ పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేశారు. గౌరవ అతిథులుగా లయన్ వల్లాల కృష్ణహరి, లయన్ కొల్లూరి ఆనందం, లయన్ సోమారపు లావణ్య, లయన్ విజయలక్ష్మి తనిపర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మహేందర్ గౌడ్ మాచిడి మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, యువత సంక్షేమం తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి క్లబ్‌కు మరింత గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో లయన్స్ సభ్యులు, పి మల్లికార్జున్ రాజేశ్వరరావు చంద్రమౌళి అమరేశ్వర రావు బుచ్చిరెడ్డి శ్రీనివాసరెడ్డి గోపాల్ రెడ్డి రాజిరెడ్డి సాయికృష్ణ అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.






# రూ.500 బోనస్ ఇకపై ఏడు రకాల వడ్లకే



7 రకాల సన్నాలకే ప్రభుత్వ బోనస్...

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -22(అక్షరం న్యూస్ )

ఏటా రైతులు 33 రకాలైన సన్న వరి సాగు చేసేవారు. వీటిల్లో కొన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరిస్తుండగా, మిగతావి ప్రైవేటు మిల్లర్లు కొంటున్నారు. రైస్? మిల్లర్లు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్నదాతలను ఇబ్బందులు పెడుతున్నారు. కొంతమంది మీరు పండించిన ధాన్యం రకం కొనలేమని చేతులెత్తేస్తున్నారు. మరి కొంతమంది 50 కిలోల బస్తాకు రెండు నుంచి 4 కేజీల తరుగును తీస్తున్నారు.

వీటిని గుర్తించిన ప్రభుత్వం ఏడు రకాల సన్నాలనే పండించాలని రైతులకు సూచిస్తోంది. రైతు వేదికల్లో నేటి నుంచి విత్తన మేళాలను నిర్వహించి, వాటి ప్రయోజనాలపై అన్నదాతలకు విస్తృత ప్రచారం కల్పించాలని నిర్ణయించింది. వీటికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు (ఎంఎస్?పీ) అదనంగా రూ.500 బోనస్?ను చెల్లించాలని భావిస్తోంది

ఆ 7 రకాలు ఇవే :

తెలంగాణ సోన రకం (ఆర్ఎన్ఆర్-15048) :

పంట కాలం వ్యవధి 120నుంచి 125రోజులు ఉంటుంది. ఇవి బ్లాస్ట్ వృధిని తట్టుకోగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. హెడ్ రైస్ రికవరీ 67 శాతంపైనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

సాంబ మసూరి రకం

(బీపీటి-5204) :ఈ పంట కాలపరిమితి 145 నుంచి 150 రోజులు ఉంటుంది. సుగంధబరితమైన ధాన్యం గింజ. ఎగుమతులకు అనుకూలంగా ఉంటుంది.

కేఎన్ఎం (1638) :కేఎన్?ఎం

పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు ఉంటుంది. వ్యాధులను తట్టుకొనగలిగే శక్తి ఉంటుంది.

హెచ్ఎంటీ సోన

:ఈ పంటకాలపరిమితి 135 నుంచి 145 రోజులు ఉంటుంది. సూపర్ ఫైన్ రకం తెల్లని గింజ. అద్భుతమైన రుచి. మార్కెట్‌లో ఈ రకం ధాన్యానికి మంచి డిమాండ్ ఉంది

జైశ్రీరాం :

ఈ రకం పంటకాలపరిమితి 125 నుంచి 130 రోజులు. అధిక దిగుబడినిస్తుంది. వర్షాకాలం, యాసంగి సీజన్?లో సాగుకు అనుకూలం.

వీజీఎల్-44 :వీజీఎల్?

పంట కాలవ్యవధి 130 నుంచి 145 రోజులు ఉంటుంది. స్థిరమైన దిగుబడి. అన్నిరకాల నేలలకు అనుకూలం.

కేఎన్ఎం (7715) :

ఈ పంటకాలపరిమితి 125 నుంచి 130 రోజులు. సూపర్ ఫైన్ రకం. మార్కెట్‌లో వీటిని మంచి డిమాండ్ ఉంది. సాగులోనూ స్థిరత్వం ఉంటుంది

ముందు పూర్తి ధర చెల్లించాలి

:రైతన్నలు కొనుగోలు చేసిన విత్తనాలకు ముందుగా పూర్తి ధరను చెల్లించాల్సి ఉంటుంది. పంట కాలం ముగిసేంత వరకు బిల్లును భద్రపరచుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయ విస్తరణాధికారి(ఏఈవో) ఆ రైతు పొలాన్ని సందర్శించి, కొనుగోలు చేసినటువంటి విత్తనాలనే పంట సాగుకు ఉపయోగించారని ధ్రువీకరిస్తారు. అప్పుడు విత్తన సబ్సిడీ రైతుల అకౌంట్లలో పడుతుంది

# రాత్రంతా ధనియాలు నానబెట్టి ఉదయాన్నే ఆ నీళ్లు తాగండి..

- **ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?**

వంటింట్లో ఉండే రకరకాల మసాలా దినుసుల్లో ధనియాలు కూడా ప్రధానమైనవి. దాదాపు అన్ని రకాల వంటకాల్లో ధనియాలను సువాసన కోసం వినియోగిస్తుంటారు. ధనియాల్లోని ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే మన పూర్వీకులు ధనియాలను ఆహారంలో భాగం చేశారు. అయితే ధనియాలను కేవలం వంటల్లో ఉపయోగించడం ద్వారా మాత్రమే కాకుండా.. ఔషధంగా కూడా వినియోగించవచ్చు. ధనియాలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఆ నీళ్లను ఉదయాన్నే తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయట. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ప్రయోజనాలు..

ప్రతిరోజు ఉదయం నానబెట్టిన ధనియాల నీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్‌కి వ్యతిరేకంగా పోరాడుతాయి. ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తాయి. ఆరోగ్య నిపుణులు తెలిపిన ప్రకారం.. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ధనియాల నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. ధనియాల నీటితో జీవక్రియ మెరుగవుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలకు చెక్ పెట్టొచ్చు. తీసుకున్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. ధనియాల్లో విటమిన్ కె, విటమిన్ సి, విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడంవల్ల జుట్టు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ప్రతి రోజు ధనియాలు నానబెట్టిన నీటిని తీసుకుంటే జుట్టు రాలుడు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ బాధితులకు కూడా ధనియాల నీరు ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉండేవారు ప్రతి రోజూ ఉదయం నానబెట్టిన ధనియాల నీటిని తీసుకుంటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన జలుబు, దగ్గు లాంటి సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే రోజూ ధనియాల నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీ సమస్యలతో బాధపడే వారికి కూడా ధనియాల నీరు బాగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా యూరినరీ ట్రాక్ ఇన్‌ఫెక్షన్ సమస్యలు ఉన్నవారు కూడా ధనియాల నీటిని రోజూ పరగడుపున తీసుకోవాలి.

## సింధుజలాలపై అవసరమైతే యుద్ధం

- భారత్‌తో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధం
- పాక్ రక్షణ మంత్రి ఖవాజా ప్రేలాపనలు

ఇస్లామాబాద్,జూన్22 సింధు జలాల కోసం అవసరమైతే భారత్‌తో యుద్ధం చేస్తామని పాక్ ప్రగల్భాలు పలికింది. సింధు జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గేది లేదని భారత్ స్పష్టం చేసిన నేపథ్యంలో, పాకిస్థాన్ రక్షణమంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్ చర్యలు తమ నీటి సరఫరాకు ముప్పు కలిగిస్తున్నాయని, అవసరమైతే ఆ దేశంపై యుద్ధానికి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం సింధు జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదానికి పూర్తిగా, విశ్వసనీయంగా అడ్డుకట్ట వేయకపోతే ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని భారత్ తేల్చి చెప్పింది. కాగా, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని తగ్గించే లేదా అడ్డుకునే ప్రయత్నాలు జరిగితే అది జాతీయ భద్రతా సమస్యగా మారుతుందని ఆసిఫ్ అన్నారు. పాక్ ఆర్థిక వ్యవస్థ, కోట్లాది మంది ప్రజల జీవనాధారం సింధు నదీ వ్యవస్థపై ఆధారపడి ఉందని ఆసిఫ్ అన్నారు. ఈ నేపథ్యంలో నీటి హక్కులను కాపాడుకునేందుకు అన్ని మార్గాలనూ ఉపయోగిస్తామని, అవసరమైతే యుద్ధం వరకు వెళ్లడానికి కూడా వెనుకాడబోమని ఆసిఫ్ హెచ్చరించారు. సింధు జలాల ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధు నదీ వ్యవస్థలోని ఆరు నదులను భారత్, పాకిస్థాన్‌కు సమానంగా కేటాయించారు. ఒప్పందం ప్రకారం రావి, బియాస్, స్లటెజ్ నదులపై భారత్‌కు హక్కులుంటాయి. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు హక్కులుంటాయి. అలాగే పాకిస్థాన్‌కు కేటాయించిన మూడు నదులపై కూడా భారత్‌కు కొన్ని పరిమిత హక్కులు ఉన్నాయి. పాక్‌కు కేటాయించిన నదులపై భారత్ జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించుకోవచ్చు. తాగునీరు, గృహ అవసరాలకు నీటిని వినియోగించుకోవచ్చు. అలాగే పరిమిత స్థాయిలో సాగునీటికి కూడా ఉపయోగించు కోవచ్చు. అయితే నదుల ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకునే హక్కు భారత్‌కు లేదు. ఃాగా, ఇటీవలి ఉగ్రవాద ఘటనల తర్వాత భారత్ ఈ ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదానికి మద్దతు కొనసాగితే పాత విధానంలో ఒప్పందం కొనసాగదని భారత్ స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో చీనాబ్, జీలం నదులపై కొన్ని ప్రాజెక్టులు నిర్మిస్తోంది. ఈ నిర్మాణాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

## మాస్కోపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

### డ్రోన్‌లతో వరుస దాడులతో రష్యా ఉక్కికిబిక్కిరి

మాస్కో,జూన్22 రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు కొనసాగిస్తోంది. మాస్కో, దాని పరిసరాల ప్రాంతాలే లక్ష్యంగా ఆదివారం వందల డ్రోన్లతో విరుచుకుపడింది. వాటిలో దాదాపు 60 డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దాడుల నేపథ్యంలో నగరంలోని నాలుగు విమానాశ్రయాలు మూతపడ్డాయి. క్రిమియాపై కూడా ఉక్రెయిన్ దాడులకు పాల్పడుతుండడంతో అదనపు భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా క్రిమియాలో సోమవారం జరగాల్సిన అన్ని బహిరంగ కార్యక్రమాలను అధికారులు రద్దు చేశారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఇంధన సదుపాయాలు, చమురు శుద్ధి కేంద్రాలపై కీవ్ దాడులు చేయడంతో క్రిమియా ప్రాంతంలో ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం నెలకొంది. దీంతో నగరవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్లలో ప్రజలకు, ప్రభుత్వేతర సంస్థలకు ఇంధన విక్రయాలను నిలిపివేశారు. విరామం ఇవ్వకుండా ఉక్రెయిన్ ప్రతిరోజూ వందల డ్రోన్‌లతో విరుచుకు పడుతుండడంతో మాస్కో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంపై రష్యా చేసిన ప్రతిదాడుల్లో ఒకరు మరణించగా.. ముగ్గురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమవ్వగా.. ఇంధన నిల్వ ట్యాంకులలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.

## అమెరికాకు షాకిచ్చిన చైనా

- పలు రక్షణ కంపెనీలపై ఆంక్షలు

బీజింగ్,జూన్22 అమెరికాకు చెందిన 10 సైనిక సంబంధిత కంపెనీలపై చైనా ఆంక్షలు విధించింది. ఆయా కంపెనీలకు పౌర–మిలిటరీ వినియోగ వస్తువుల ఎగుమతిని నిషేధిస్తున్నట్లు తెలిపింది. వీటిల్లో రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. అగ్రరాజ్యం ఇటీవల తమ రక్షణ రంగ కాంట్రాక్టుల్లో చైనా టెక్ కంపెనీలను నిషేధించిన నేపథ్యంలో బీజింగ్ ఈ చర్యలు చేపట్టింది. దీంతో పాటు అమెరికాకు చెందిన 46 కంపెనీల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేయకుండా తమ ప్రభుత్వ రంగ సంస్థలను నిరోధించనున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతే కాకుండా ఇతర దేశాలు చైనా నుంచి కొనుగోలు చేసిన వస్తువులను.. ఆంక్షలకు గురైన అమెరికా కంపెనీలకు బదిలీ చేయడాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపింది. చైనా సైన్యంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. అలీబాబా, బైడూ సహా పలు టెక్ కంపెనీలపై ఈ నెల ఆరంభంలో అమెరికా రక్షణ శాఖ నిషేధం విధించింది. ఇకపై ఆయా కంపెనీలు అగ్రరాజ్య సైనిక కాంట్రాక్టులను పొందలేవని తెలిపింది. ఈ ఏడాది మే నెలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన ట్రంప్.. ఇరు దేశాల మధ్య పరస్పర వాణిజ్య సహకారంపై అంగీకారానికి వచ్చారు. అయితే, నెల తిరక్కుండానే బీజింగ్ కంపెనీలపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించడం గమనార్హం. దీంతో బీజింగ్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది.

## ఖతార్ గ్యాస్ క్షేత్రంలో భారీ పేలుడు

- 54మందికి తీవ్ర గాయాలు..18మంది ఆచూకీ గల్లంతు

ఖతార్,జూన్22 ప్రపంచ గ్యాస్ వాణిజ్యానికి ఆయువుపట్టు వంటి ఖతార్ రస్ లఫాన్ క్షేత్రంలో బర్జాన్ ప్లాంట్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 54 మంది గాయపడగా.. 18మంది జాడ గల్లంతైంది. ఈ పేలుడుతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అయితే పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అలాగే ప్రాణనష్టంపై వివరాలు అందాల్సి ఉంది. వాస్తవానికి ఇరాన్–అమెరికా యుద్ధం వేళ ఐఆర్‌జీసీ దళాలు ఈ గ్యాస్ క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకొని భారీగా దాడులు చేశాయి. దీంతో గ్యాస్ ప్లాంట్ దెబ్బతిని భారీగా ఉత్పత్తి సామర్థ్యం పడిపోయింది. కొన్నాళ్ల క్రితమే ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గు ముఖం పట్టడంతో గ్యాస్ ఉత్పత్తి తిరిగి ప్రారంభించేందుకు ఖతార్ చర్యలు చేపట్టింది.

ఖతార్ రాజధాని దోహాకు ఈశాన్యంగా 80 కిలోమీటర్ల దూరంలో పర్షియన్ గల్ఫ్ తీరంలో రస్ లఫాన్ నగరం ఉంది. భౌగోళికంగా వ్యూహాత్మక ప్రదేశంలో ఉండటంతో ఇది ఆసియా, ఐరోపా ఎగుమతులకు అత్యంత అనువైన ప్రదేశం. ఇక్కడి నుంచి గ్యాస్ దాదాపు 30 దేశాలకు పైగా ఎగుమతి అవుతోంది. వీటిల్లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన జపాన్, దక్షిణ కొరియా, భారత్, ఐరోపా సమాఖ్య, చైనా వంటి దేశాలు ఉన్నాయి.

భారత ఎల్‌ఎన్‌జీ దిగుమతుల్లో ఖతార్ నుంచి 40–47శాతం వరకు హర్మూజ్ జలసంధి దాటుకొని వస్తున్నాయి. ఈ గ్యాస్ క్షేత్రాన్ని ఖతార్ ఎనర్జీనే నిర్వహిస్తుంది. భారత్–ఖతార్ మధ్య 2024లో 78 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం జరిగింది. దీని ప్రకారం 2028 నుంచి 20 ఏళ్లపాటు ఏటా 7.5 మిలియన్ టన్నుల ఎల్‌ఎన్‌జీ సరఫరా చేయాల్సి ఉంటుంది. ఖతార్ ఎల్‌ఎన్‌జీ భారత్‌లో విద్యుత్తు, ఎరువుల ఉత్పత్తి, పరిశ్రమలు, గృహోపయోగానికి చాలా కీలకం. అమెరికా, ఆఫ్రికాతో పోల్చుకొంటే ఇక్కడి నుంచి భారత్‌కు గ్యాస్ తరలించడం చాలా చౌక.

# ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన !



హైదరాబాద్, జూన్22 ఎల్‌నినో ప్రభావంతో దేశ వ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

## నెత్తురోడిన ఎపి రోడ్లు

- వేర్వేరు ప్రమాదాల్లో ఐదగురు మృతి
- ప్రకాశంలో ముగ్గురు, తిరుపతిలో ఇద్దరు మృత్యువాత

తిరుపతి,జూన్22 ఎపిలో రోడ్లు నెత్తురోడాయి. వేర్వేను రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం చెందారు. ప్రకాశం జిల్లాలో ముగ్గురు, తిరుపతి జిల్లాలో ఇద్దరు మృతి చెందారు. ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం కామేపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన 10 మంది నాదెండ్ల మండలం సంకురాత్రిపాడులో జరిగే దశదిన కర్మకు హాజరయ్యేందుకు ఆటోలో బయల్దేరారు. కామేపల్లి రైల్వే అండర్‌పాస్ సమీపానికి వచ్చేసరికి.. గ్రానైట్‌తో వస్తున్న లారీ మలుపు తిరుగుతూ.. ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడుకొండలు (60), రమణమ్మ (50) అక్కడిక్కడే మృతి చెందారు. గాయపడిన మరో ఏడుగురిని సమీపంలోని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సుబ్బాయమ్మ (70) ప్రాణాలు కోల్పోయారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం ఉడుంవారిపల్లి వద్ద సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం రాత్రి ఓ ఆర్టీసీ బస్సు తిరుపతి నుంచి కడప వెళ్తోంది. మరోవైపు ఓ లారీ ఎర్రగుంట్ల నుంచి చెన్నైకి వెళ్తోంది. ఉడుంవారిపల్లి వద్దకు రాగానే లారీ.. బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడాది వయసు గల చిన్నారి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పలువురికి కాళ్లు, చేతులు తెగిపడి రోడ్డు మొత్తం రక్తసిక్తమైంది. కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్సులో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విరిగిన చేతిని సైతం అంబులెన్స్‌లో ఆస్పత్రికి పంపడం ప్రమాద తీవ్రతకు అద్దం పట్టింది. రాజంపేట నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. అందులో కె. జస్విక (16) అనే బాలిక చికిత్స పొందుతూ మృతి చెందింది. కోడూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చిత్తూరు జిల్లాలో దారుణ ఘటన

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణం

చిత్తూరు,జూన్22 చిత్తూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన దిగుమసపల్లె పంచాయతీ బంగారెడ్డిల్లిలో జరిగింది. దామోదరం(30) అనే వ్యక్తి.. తన భార్య నిర్మల(25), కుమారుడు రాజేష్, కుమార్తె శ్రీవిద్యకు విషమిచ్చి, అనంతరం తానూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కొన్ని రోజులుగా సీఎంసీ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. భార్య ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవడం, ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉండటంతో దామోదరం ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న బీఎన్‌ఆర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దామోదర్.. సూసైడ్ నోట్‌లో బ్యాంకు ఏటీఎం కార్డు, ఫోన్‌పే పిన్ నెంబర్ రాసిపెట్టాడు. అంత్యక్రియలకు తన ఖాతా నుంచే డబ్బులు వాడుకోవాలని లేఖలో పేర్కొన్నాడు.

## సిఎం హోదాలో విజయ్ తొలి పుట్టినరోజు



### శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ, సినీ ప్రముఖులు

### ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ, రాహుల్, స్టాలిన్ , పవన్ శుభాకాంక్షలు

చెన్నై,జూన్22 తమిళ నాడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టిస్తూ ఎన్నికల్లో పోటీచేసిన తొలిసారే విజయాన్ని సాధించిన విజయ్ ముఖ్యమంత్రి హోదాలో సోమవారం పుట్టినరోజు చేసుకున్నారు. దీంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాత్రి శివకాశిలో గంటసేపు బాణాసంచా కాల్చి అభిమానులు సందడి చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయుష్షుతో జీవించాలని ప్రార్థిస్తున్నాను అంటూ ప్రధాని మోదీ సందేశం తెలిపారు. విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. అన్ని ప్రయత్నాలలో మీరు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. తమిళ ప్రజల హక్కులు, గౌరవం, ఆకాంక్షలను పరిరక్షించడంలో, రాష్ట్ర ప్రగతి కోసం కలిసి పనిచేయడంలో నేను మీకు అండగా నిలుస్తానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. విజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా. మీరు చేపట్టే అన్నీ ప్రయత్నాల్లో విజయం సాధించాలని.. ప్రజలకు ఇలానే సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియచేశారు. విజయ్ మీరెప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని.. ప్రజలకు సేవను కొనసాగించడానికి అవసరమైన శక్తిని పొందాలని కోరుకుంటూ.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్. కోట్ల మంది ప్రేమను సొంతం చేసుకున్న తమ్ముడు విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు అని నటుడు కమల్ హాసన్ తెలిపారు. హ్యాపీ బర్త్‌డే విజయ్ సర్. ఈ సంవత్సరమంతా మీకు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నానని నటి నయనతార శుభాకాంక్షలు తెలిపారు. నా సోదరుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ నటి ఖుష్బూ తెలిపారు.

# బాలకృష్ణ- కొరటాల కాంబో


**25న షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం**



బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెం లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# ప్రేక్షకుల దృక్కోణం మారింది

**అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్**



సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.

# అనిల్ రావిపూడి మూవీలో ఛాన్స్ అంటూ ప్రకటనలు

**అవన్నీ ఫేక్..నమ్మొద్దంటూ ప్రకటన విడుదల**

ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలోక్రేజ్ ఉన్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన మూవీలో నటించేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతారు. దీన్నే అదనుగా తీసుకుని కొంతమంది సరికొత్త మోసానికి తెరలేపారు. ఈ విషయం కాస్తా చిత్ర నిర్మాణ సంస్థ దృష్టికి వెళ్లడంతో అవన్నీ ఫేక్ అంటూ ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్నది. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈ మూవీ మొదలైంది. అంతేకాదు, 'రాయల సీమ నేపథ్యం' అంటూ ప్రచారాన్ని కూడా అనిల్ రావిపూడి వినూత్నంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఇందులో నటించే అవకాశం ఇప్పిస్తామంటూ కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటనలు ఇవ్వడం మొదలు పెట్టారు. దీంతో అవన్నీ ఫేక్ అంటూ నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ తెలిపింది. మా సినిమా పేరుతో ఒక నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కాస్టింగ్ కాల్‌కు, మా చిత్ర బృందానికి ఎలాంటి సంబంధం లేదు. దయచేసి అలాంటి మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దు. మా సినిమా తరపున కాస్టింగ్ పేరుతో సంప్రదిస్తున్న వ్యక్తులకు మీ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పత్రాలు లేదా డబ్బు ఇవ్వవద్దని విజ్ఞప్తి. మా చిత్రానికి సంబంధించిన ఏవైనా అధికారిక కాస్టింగ్ ప్రకటనలు ఉంటే, అవి కేవలం మా అధికారిక, ధ్రువీకరించిన సోషల్ మీడియా ఖాతాల ద్వారానే ప్రకటిస్తాం. జాగ్రత్తగా ఉండండి. మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ భేటీ

**కూతురు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం**

దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఏపీ ప్రభుత్వం మెహర్ రమేశ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మెహర్ రమేశ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాక్సాఫీస్ వద్ద కాక్‌టెయిల్-2 సంచలనం



**భారీ వసూళ్లు రాబడుతున్న మూవీ**

బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ మూవీగా థియేటర్లలోకి వచ్చింది 'కాక్‌టెయిల్ 2'. షాహిద్ కపూర్, రష్మిక మందన్న, కృతి సనన్ జంటగా హోమీ అదాజానియా దర్శకత్వంలో వచ్చిన కాక్‌టెయిల్ బాక్సాఫీస్ వద్ద అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. మొదటి వీకెండ్‌లోనే ఈ సినిమా ఇండియా వ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. మూడు రోజుల్లోనే మంచి హోల్డ్ సాధించి ట్రేడ్ వర్గాల్లో పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమా బాక్సాఫీస్ ప్రయాణాన్ని గమనిస్తే.. మొదటి రోజు నుంచే సాలిడ్ కలెక్షన్లు నమోదయ్యాయి. మొదటి రోజు రూ. 115.39 కోట్లు, రెండవ రోజు రూ. 19.25 కోట్లు, మూడవ రోజు ఆదివారం రూ. 20.22 కోట్లు రాబట్టి సూపర్ స్ట్రాంగ్ గా హోల్డ్ చేసింది. మొత్తంగా చూసుకుంటే మూడు రోజుల మొదటి వీకెండ్‌లో 'కాక్‌టెయిల్ 2' ఆల్ ఇండియా ట్రాక్డ్ గ్రాస్ కలెక్షన్స్ రూ. 54.86 కోట్లకు అటు ఇటుగా నమోదు చేసింది. సీక్వెల్ హైప్ కు తోడు మౌత్ టాక్ బాగుండటంతో సాలిడ్ కలెక్షన్స్ రాబట్టింది. బాలీవుడ్ బాక్సాఫీస్ పరంగా ఇదొక అద్భుతమైన వీకెండ్ ఓపెనింగ్ అని చెప్పొచ్చు. అయితే పోటీలో మరే ఇతర సినిమాలు లేకపోవడం ఈ సినిమా రన్ కు కాస్త కలిసొచ్చే అంశం. మరి వీక్‌డేస్‌లో ఈ సినిమా ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రూ. 150కోట్లతో తెరకెక్కిన కాక్‌టెయిల్ 2 ఫైనల్ రన్ లో ఎంత సాధిస్తుందో చూడాలి.



# కలెక్షన్లలో మా ఇంటి బంగారం దూకుడు

**పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకుల ఆదరణ**



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. దాదాపు మూడు సంవత్సరాల విరామం తర్వాత సమంత నుంచి వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ విజయపథంలో కొనసాగుతోంది. మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ మూవీ, వీకెండ్‌లో మరింత జోరు చూపించి భారీ కలెక్షన్లను నమోదు చేసింది. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలకు కనిపించే స్థాయిలో 'మా ఇంటి బంగారం'కు ప్రేక్షకుల నుంచి స్పందన లభిస్తోంది. మొదటి రోజు మంచి ఓపెనింగ్స్ సాధించిన ఈ చిత్రం, శనివారం, ఆదివారం రోజుల్లో మరింత మెరుగైన వసూళ్లను రాబట్టింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం మూడు రోజుల్లోనే మా ఇంటి బంగారం సినిమా ఇండియా వైడ్ నెట్ కలెక్షన్లలో రూ.23.10 కోట్ల మార్కును దాటేసింది. ఈ మూడు రోజుల్లో సినిమా సాధించిన మొత్తం ఇండియా గ్రాస్ కలెక్షన్లు రూ.26.69 కోట్లకు చేరాయి.సమంతకు ఉన్న క్రేజ్ కారణంగా ఈ చిత్రానికి తెలుగు రాష్ట్రాల్లోభారీ స్పందన లభించింది. కేవలం తెలుగు వెర్షన్ నుంచే మూడో రోజు రూ.9.50 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం.కుటుంబ ప్రేక్షకులు, మహిళలు, యువత ఈ చిత్రానికి పెద్ద ఎత్తున థియేటర్లకు రావడంతో అనేక ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయి.ముఖ్యంగా మౌత్ టాక్ సినిమాకు అతిపెద్ద బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పంచుకోవడం, కుటుంబంతో కలిసి చూడదగిన చిత్రంగా ప్రశంసించడం వల్ల వసూళ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు భారీ ఓపెనింగ్స్ సాధించడం అరుదుగా కనిపిస్తుంది. అయితే 'మా ఇంటి బంగారం' ఆ రికార్డులను తిరగరాస్తూ, సమంత స్టార్‌డమ్‌కు మరోసారి నిదర్శనంగా నిలిచింది. సినిమాలో సమంత నటన, ఎమోషనల్ సన్నివేశాలు, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చాలా కాలం తర్వాత ఆమె పూర్తి స్థాయి ప్రధాన పాత్రలో కనిపించడంతో అభిమానులు కూడా థియేటర్లకు భారీగా తరలివస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో కుటుంబ భావోద్వేగాలు, హాస్యం, యాక్షన్ అంశాలను సమతుల్యంగా మిళితం చేశారు. ప్రేక్షకులను ఆకట్టుకునే కథనం, సహజమైన పాత్రల రూపకల్పన సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి.గుల్షన్ దేవయ్య, దిగంత్, గౌతమి, శ్రీముఖి తదితరులు తమ పాత్రల్లో మెప్పించగా, సమంతతో వారి సన్నివేశాలు సినిమాకు మరింత బలం చేకూర్చాయి. వీకెండ్‌లో అనేక ప్రాంతాల్లో థియేటర్లు హౌస్‌ఫుల్‌గా మారాయి. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన సినిమాను సూపర్ హిట్ దిశగా నడిపిస్తోంది. పలు మల్టీప్లెక్స్‌లతో పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా మంచి ఆక్యుపెన్సీ నమోదవుతోంది.




# ఇంగ్లాండ్ జట్టులోకి స్టోక్స్ అడుగు

న్యూజిలాండ్‌తో జూన్ 25 నుంచి ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా ప్రారంభం కానున్న మూడో టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టులోకి బెన్ స్టోక్స్, గస్ అట్కిన్సన్ తిరిగి వచ్చారు. లండన్ నైట్ క్లబ్‌లో రగ్బీ ఆటగాడితో ఘర్షణ పడి ఈసీబీ నిబంధనలు ఉల్లంఘించినందుకు వీరిని రెండో టెస్టుకు దూరం పెట్టారు. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమం కావడంతో, ఈ నిర్ణయాత్మక ఆఖరి టెస్టులో బెన్ స్టోక్స్ తిరిగి కెప్టెన్‌గా ఇంగ్లాండ్ జట్టును నడిపించనున్నాడు. న్యూజిలాండ్‌తో జూన్ 25 నుంచి ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా ప్రారంభం కానున్న మూడో టెస్టుకు ఇంగ్లాండ్ జట్టులో బెన్ స్టోక్స్ , గస్ అట్కిన్సన్ జట్టులో చోటు దక్కించుకున్నారు. తొలి టెస్టులో ఇంగ్లాండ్ విజయం సాధించిన తర్వాత లండన్ నైట్ క్లబ్‌లో జరిగిన సంఘటన తరువాత వీరిద్దరినీ జట్టు నుంచి తప్పించారు. కానీ మూడో టెస్టుకు ముందు వీరిద్దరూ తిరిగి జట్టులోకి వచ్చారు. బెన్ స్టోక్స్ తిరిగి సారథ్య బాధ్యతలు చేపడతాడని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ధ్రువీకరించింది.కాగా లార్డ్స్‌తో న్యూజిలాండ్‌తో టెస్టు మ్యాచ్ ముగిసిన తర్వాత జూన్ 8న స్టోక్స్, అట్కిన్సన్ ఇద్దరూ ఓ నైట్ క్లబ్‌కు వెళ్లారు. నిజానికి ఇలా వెళ్లేందుకు వారికి అనుమతి లేదు. అయినా ఈసీబీ నిబంధలను ఉల్లంఘించి వారు అక్కడికి వెళ్లారు. నైట్ క్లబ్‌లో రగ్బీ ఆటగాడు టోటోవా ఔవాతో వీరు ఘర్షణకు దిగినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఓ సెక్యూరిటీ సిబ్బందికి కూడా గాయాలు కావడంతో విషయం ముదిరింది. దీంతో వారిని జట్టు నుంచి తప్పించారు. ఆ తర్వాత బెన్ స్టోక్స్, అట్కిన్సన్ వెళ్లి కౌంటీల్లో ఆడారు. కానీ ఈసీబీ సూచన మేరకు కౌంటీల్లో తమ తర్వాతి మ్యాచుకు వీరు దూరమయ్యారు. న్యూజిలాండ్‌తో మూడో టెస్టు కోసం ఎంపిక చేసిన జట్టులో చోటు సంపాదించారు. కాగా లార్డ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఇంగ్లాండ్.. న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. కానీ రెండో టెస్టులో మాత్రం 253 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. దీంతో రెండు టెస్టులు ముగిసే సరికి సిరీస్ 1-1తో సమమైంది. నిర్ణయాత్మక మూడో టెస్టు జూన్ 25 నుంచి ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచు ఫలితం సిరీస్ విజేత ఎవరో తేల్చనుంది.

# బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాలి

**భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ సూచన**




ఆదివారం ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఓటమిపై భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ స్పందిస్తూ.. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఒక చిన్న మార్పు చేయాలని సూచించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను 5వ స్థానానికి బదులుగా 4వ స్థానంలో బ్యాటింగ్‌కు పంపించాలని, అలాగే జెమిమా రోడ్రిగ్స్‌ను 5వ స్థానంలో ఆడించాలని ఆమె ప్రతిపాదించారు. ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే భారత్ గ్రూప్-ఎ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని, సెమీఫైనల్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకునేదని, కానీ ఈ ఓటమితో ఇకపై టోర్నమెంట్‌లో భారత్‌కు తప్పులు చేసే అవకాశం లేదని మిథాలీ పేర్కొన్నారు. మిథాలీ రాజ్ మాట్లాడుతూ--- "భారత్‌కు ఇది నిరాశాజనకమైన మ్యాచ్. ఈ మ్యాచ్ గెలిచి ఉంటే పట్టికలో అగ్రస్థానంలో నిలిచేవారు. కానీ ఇప్పుడు సెమీస్‌కు చేరాలంటే ఆస్ట్రేలియాపై ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి వచ్చింది. బ్యాటింగ్ ఆర్డర్ పరంగా చూస్తే, హర్మన్‌ప్రీత్ కౌర్ 5వ స్థానంలో అంత లేట్‌గా బ్యాటింగ్‌కు రావడం మనం తరచుగా చూడలేదు. కాబట్టి ఆమె 4వ స్థానంలో, జెమిమా 5వ స్థానంలో వస్తే బాగుంటుంది. జెమిమా గతంలో 5వ స్థానంలో ఆడి చాలా పరుగులు చేసింది. ఆమె క్రీజులోకి వచ్చే సమయానికి స్పిన్నర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది. స్పిన్‌ను ఆడటం జెమిమా బలం. ఆమె క్రీజు వెలుపలికి వచ్చి ఆడటంతో పాటు స్వీప్స్, స్వీప్ షాట్లు బాగా ఆడుతుంది. హర్మన్‌ప్రీత్ ముందుగా వచ్చి, ఆ తర్వాత జెమిమా వస్తే ఆమెకు ఫామ్‌లోకి రావడానికి, మంచి రిథమ్ అందుకోవడానికి సహాయపడుతుంది" అని అన్నారు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 158 పరుగుల పోటీతత్వ స్కోరు సాధించి మ్యాచ్‌పై పట్టు సాధించినట్లే కనిపించింది. అయితే దక్షిణాఫ్రికా బ్యాటర్ మరిజానే కాప్ కేవలం 45 బంతుల్లోనే 81 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి, చివరి ఓవర్లో తన జట్టును గెలిపించింది. ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది మొదటి ఓటమి. దీంతో నాకౌట్ దశకు వెళ్లే మార్గం క్లిష్టంగా మారింది. మ్యాచ్ ఓడిపోయినప్పటికీ, యువ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి ప్రదర్శనను మిథాలీ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ చరణి ఒకే ఓవర్లో రెండు కీలక వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను 25/2 స్కోరు వద్ద దెబ్బతీసి భారత్‌ను తిరిగి మ్యాచ్‌లోకి తెచ్చింది. శ్రీ చరణి గురించి మిథాలీ మాట్లాడుతూ--- "శ్రీ చరణి త్వరగా నేర్చుకునే ఆటగాడు. ఇంగ్లండ్ వాతావరణంలోనే ఆమె అరంగేట్రం చేసింది కాబట్టి ఇక్కడి పరిస్థితులపై ఆమెకు అవగాహన ఉంది. పిచ్ నుండి స్పిన్నర్లకు పెద్దగా సహకారం లేకపోయినప్పటికీ, ఆమె స్థిరంగా స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేసింది. వేగాన్ని, లెంగ్త్‌ను మారుస్తూ తనకు కావాల్సిన ఫీల్డింగ్‌ను సెట్ చేసుకుంది. రెండో స్పెల్‌లోనూ ఆమె చాలా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులను నియంత్రించింది" అని కొనియాడారు. రెండు క్యాచ్‌లు డ్రాప్ అవ్వడం, కాప్ అద్భుత బ్యాటింగ్ కారణంగా భారత్ మ్యాచ్‌ను కాపాడుకోలేకపోయింది.

# నెయ్‌మార్ రీఎంట్రీ ఖాయం..!



ఫిఫా వరల్డ్ కప్ 2026 లో సరికొత్త డ్రామా స్టార్ట్ అయింది. బ్రెజిల్ సూపర్‌స్టార్ నెయ్‌మార్ జూనియర్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించే ఒక బిగ్ అప్‌డేట్ . నార్త్ అమెరికాలో జరుగుతున్న ఈ మెగా టోర్నమెంట్‌లో కాఫ్ ఇంజరీ వల్ల ఫస్ట్ రెండు గ్రూప్ మ్యాచులకు దూరమైన నెయ్‌మార్, ఇప్పుడు కంప్లీట్ ఫిట్‌నెస్ సాధించి గ్రౌండ్ లోకి అడుగుపెట్టాడు. ఆదివారం తను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్న పిక్చర్స్ ను ఎక్స్ లో షేర్ చేస్తూ.. "థాంక్యూ గాడ్, నేను చాలా హ్యాపీగా ఉన్నా!!" అంటూ ఎమోషనల్ క్యాప్షన్ పెట్టాడు. స్కాట్లాండ్‌తో బుధవారం జరగబోయే డిసైడింగ్ గ్రూప్-జ మ్యాచ్ లో నెయ్‌మార్ ఆడటం దాదాపు ఖాయమనే హింట్ ఈ పోస్ట్ ద్వారా క్లియర్ గా అర్థమవుతోంది. నెయ్‌మార్ లేనప్పటికీ బ్రెజిల్ టీమ్ ఫస్ట్ మ్యాచ్ లో మొరాకోతో 1-1 తో డ్రా చేసుకుని, ఆ తర్వాత హైతీని 3-0 తో ఓడించి గ్రూప్-జ లో టాప్ పొజిషన్ కు చేరింది. బ్రెజిల్ స్క్వాడ్ హైతీ మ్యాచ్ కోసం ఫిలడెల్ఫియా వెళ్లినప్పుడు, నెయ్‌మార్ మాత్రం న్యూజెర్సీలోని ట్రైనింగ్ బేస్ లోనే ఉండి తన పర్సనల్ రిహాబిలిటేషన్ ప్రోగ్రామ్ కంటిన్యూ చేశాడు. వీకెండ్ లో అతను ఆన్-ఫీల్డ్ వర్క్ స్టార్ట్ చేసి ఫిజికల్, బాల్ డ్రిల్స్ లో పార్టిసిపేట్ చేశాడు. బ్రెజిల్ హెడ్ కోచ్ కార్లో అన్సెలోటి కూడా నెయ్‌మార్ కంబ్యాక్ ను కన్ఫర్మ్ చేశాడు. "నెయ్‌మార్ సోమవారం నుంచి టీమ్‌తో కలిసి ఫుల్ ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొంటాడు. స్కాట్లాండ్‌తో జరిగే బిగ్ మ్యాచ్ లో ఆడేందుకు తను అవైలబుల్ గా ఉంటాడు" అని అన్సెలోటి మీడియా ముందు స్పష్టం చేశాడు. ఒకవేళ స్కాట్లాండ్ మ్యాచ్ లో నెయ్‌మార్ ప్లేయింగ్ ఎలెవన్ లోకి వస్తే, అక్టోబర్ 2023 తర్వాత బ్రెజిల్ జెర్సీలో అతనికి ఇదే ఫస్ట్ మ్యాచ్ అవుతుంది. అప్పట్లో ఉరుగ్వేతో జరిగిన వరల్డ్ కప్ క్వాలిఫైయర్ మ్యాచ్ లో నెయ్‌మార్ మోకాలికి తీవ్రమైన ఏసీఎల్ ఇంజరీ అయింది. ఈ సర్జరీ వల్ల అతను చాలా కాలం పాటు ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ కు దూరం కావాల్సి వచ్చింది. బ్రెజిల్ క్వాలిఫికేషన్ క్యాంపెయిన్ లో కూడా తను ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. కాగా, నెయ్‌మార్ కెరీర్ లో ఇది ఫోర్త్ ఫిఫా వరల్డ్ కప్ కావడం విశేషం. గతంలో 2014, 2018, 2022 వరల్డ్ కప్‌లలో బ్రెజిల్ తరపున ఆడి తన క్లాస్ చూపించాడు. గాయాలతో ఇబ్బంది పడుతున్నప్పటికీ క్వాలిఫైయింగ్ రౌండ్ లో నెయ్‌మార్ ఆడిన నాలుగు మ్యాచుల్లోనే రెండు గోల్స్, మూడు అసిస్ట్ లతో కీ రోల్ ప్లే చేశాడు. ఇప్పుడు క్రీడల ప్రపంచంలో మోస్ట్ పాపులర్ అయిన నంబర్ 10 జెర్సీ స్టార్ మళ్లీ టీమ్ లోకి రావడం బ్రెజిల్‌కు కొండంత బలాన్ని ఇస్తోంది. స్కాట్లాండ్‌ను ఓడించి ఈజీగా నాకౌట్ రౌండ్ కు చేరాలనే ప్లాన్ లో ఉన్న బ్రెజిల్ టీమ్‌కు నెయ్‌మార్ ఎంట్రీ ఒక బిగ్ బూస్ట్ లాంటిది. గురువారం జరగబోయే ఈ మ్యాచ్ లో నెయ్‌మార్ ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తాడో చూడాలని ఫుట్‌బాల్ వరల్డ్ అంతా ఈగర్‌గా వెయిట్ చేస్తోంది.

# నా గురించి జనాలకు తెలియదు: వైభవ్ సూర్యవంశీ

తాను 50 ఓవర్ల క్రికెట్‌ను చాలా ఆడానని, ఆ విషయం జనాలకు తెలియదని టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అన్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైనా తనపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశాడు. శ్రీలంక గడ్డపై ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 11 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించి ప్రపంచ రికార్డ్‌ను నమోదు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ . శ్రీలంక ఆటగాడు కుశాల్య వీర రత్నే(12 బంతులు) 20 ఏళ్ల ముందు నెలకొల్పిన రికార్డ్‌ను వైభవ్ తాజా ఇన్నింగ్స్‌తో బద్దలు కొట్టాడు. ఈ సంచలన ప్రదర్శనతో భారత్-ఏ 66 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్-ఏ విజయంలో కీలక పాత్ర పోషించిన వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మాట్లాడిన వైభవ్ సూర్యవంశీ తనపై వచ్చిన విమర్శలపై స్పందించాడు. అలాగే ఈ సిరీస్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నట్లు వెల్లడించాడు. 'రికార్డ్ గురించి నాకు తెలియదు. దాని గురించి ఆలోచించ లేదు. నా ప్రణాళికలను మాత్రమే అమలు చేశా. తొలి 10 ఓవర్లలో ఎలా ఆడాలనుకున్నానో అదే చేసి చూపించా. నాపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఈ సిరీస్ ఆరంభంలో నేను అనుకున్న విధంగా ఆడలేదు. కోచ్‌లతో మాట్లాడి.. రిథమ్‌ను అందుకొన్నా. నా తప్పిదాలను సరిదిద్దుకున్నా. నేను 50 ఓవర్ల క్రికెట్ చాలా ఆడా. ఆ విషయం ప్రజలకు తెలియదు. విభిన్న పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను తీసుకోవడం ఇష్టపడతా. ఇప్పుడు ఫైనల్లో మంచి ఇన్నింగ్స్ ఆడటం బాగుంది.'అని వైభవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 377 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 94) తృటిలో శతకం చేజారగా.. తిలక్ వర్మ(90 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 67) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక-ఏ బౌలర్లలో మహమ్మద్ షిరాజ్, సహన్ అరాచిగే, దులజ్ సముదితా తలో వికెట్ తీయగా.. కుగతాస్ మతులన్, రవిందు ఫెర్నాండో, వానుజ సాహన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం శ్రీలంక-ఏ 47.1 ఓవర్లల్లో 311 పరుగులకు ఆలౌటైంది. భారత్-ఏ బౌలర్లలో యశ్ ఠాకూర్(3/45), విప్రజ్ నిగమ్(3/60) మూడేసి వికెట్లు తీయగా.. అశోక్ శర్మ,తిలక్ వర్మ చెరో వికెట్ తీసారు. అనుకూల్ రాయ్(2/42) రెండు వికెట్లు దక్కాయి.

## కోహ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇస్తాడా..?



స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన టెస్ట్ క్రికెట్ రీఎంట్రీ వార్తలకు పూర్తిగా తెరదించాడు. తన వన్8 బ్రాండ్ షూ లాంచ్ ఈవెంట్‌లో హోస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. టెస్ట్ క్రికెట్‌తో తన పని అయిపోయిందని స్పష్టం చేశాడు. కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో చేసిన మొత్తం పరుగులు 9,230 కాగా, దానికి గుర్తుగా కొత్త షూ ధరను కూడా రూ. 9,230 గానే నిర్ణయించడం విశేషం. ప్రస్తుతం కోహ్లీ దృష్టి కేవలం వన్డే ఫార్మాట్ పైనే ఉంది. విరాట్ కోహ్లీ .. ప్రపంచ క్రికెట్‌లో పరిచయం అక్కర్లేని పేరు. ఎన్నో రికార్డులు అతడి సొంతం. ఛేజ్ మాస్టర్‌గా పేరుపొందిన విరాట్ కోహ్లీ.. భారత్‌కు ఎన్నో అపురూప విజయాలు అందించాడు. ప్రపంచ క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టాడు. అయితే ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగింపు దశకు వచ్చింది. ఇప్పటికే టీ20, టెస్టులకు గుడ్ బై చెప్పేశాడు కోహ్లీ. కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ 2027 కోహ్లీ కెరీర్‌లో చివరి ఈవెంట్ అయ్యే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. అయితే ఇటీవల కొన్ని వార్తలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌కే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కింగ్.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకుని మళ్లీ రీఎంట్రీ ఇస్తాడనే వార్తలు వస్తున్నాయి. అభిమానులు కూడా ఈ వార్తలు నిజం కావాలని కోరుకుంటున్నారు. అతడిలో ఇంకా క్రికెట్ ఉందని.. టెస్ట్ క్రికెట్‌కు అతడి అవసరం ఉందని పేర్కొంటున్నారు. అయితే ఇదే విషయంపై ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోహ్లీకి ప్రశ్న ఎదురైంది. దీనికి అతడు తనదైన శైలిలో సమాధానమిచ్చాడు. ఇటీవల కోహ్లీ స్పోర్ట్స్ బ్రాడ్ వన్8 లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఈ బ్రాండ్‌లో ఓ షూ ధర రూ. 9,230గా ఉంది. టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ సాధించిన పరుగులు సైతం 9,230 కావడం గమనార్హం. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ హోస్ట్.. కోహ్లీని ఉద్దేశించి ఓ ప్రశ్న అడిగాడు. "విరాట్ మీరు ఇంకొన్ని రన్స్ చేసి.. ఆ షూ లాభాలు పెంచొచ్చు కదా?" అని అడిగాడు. దీనికి కోహ్లీ "నేను తక్కువ ధరకే అమ్మేయడానికి ఇష్టపడతా. మీరు ఏదైతే అడుగుతున్నారో దానితో.. (టెస్ట్ క్రికెట్‌ను ఉద్దేశిస్తూ.. ) నా పని అయిపోయింది. థాంక్యూ" అని విరాట్ కోహ్లీ సమాధానమిచ్చాడు. కోహ్లీ సమాధానంతో అతడు మళ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఆడబోడనే విషయం స్పష్టమైంది. కోహ్లీ.. త్వరలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది.

## ఓడినా భారత్‌కు ఛాన్స్...!



మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడినప్పటికీ, భారత్ ం2.511 అత్యుత్తమ నెట్ రన్ రేట్‌తో గ్రూప్-ఏ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. అయితే సెమీస్ చేరాలంటే జూన్ 25న బంగ్లాదేశ్, జూన్ 28న ఆస్ట్రేలియాతో జరిగే తదుపరి రెండు మ్యాచ్‌లలో భారత్ తప్పక గెలవాలి. ఒకవేళ భారత్ ఒక మ్యాచ్ ఓడిపోతే, సెమీస్ అవకాశాలు సంక్లిష్టం అవుతాయి. అప్పుడు దక్షిణాఫ్రికా మ్యాచ్ ఫలితాలపై టీమిండియా సెమీస్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టుకు షాక్ తగిలింది. ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచులో దక్షిణాఫ్రికా.. భారత్‌పై విజయం సాధించింది. తాజా విజయంతో సౌతాఫ్రికా తమ సెమీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. కానీ ఈ మ్యాచ్ ఫలితంతో టీమిండియా సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఈ టోర్నీలో భారత్, సౌతాఫ్రికా గ్రూప్-ఏలో ఉన్నాయి. పాయింట్స్ టేబుల్‌లో ఇప్పుడు ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్, సౌతాఫ్రికాల్లో కేవలం ఒక్క జట్టు మాత్రమే సెమీస్ చేరే అవకాశం ఉంది. భారత్ ఈ టోర్నీలో మిగిలిన లీగ్ స్టేజ్‌లో జూన్ 25న బంగ్లాదేశ్, జూన్ 28న ఆస్ట్రేలియాతో తలపడనుంది. సౌతాఫ్రికా చేతిలో ఓడినా.. టీమిండియా నెట్ రన్ రేట్ మెరుగ్గా ఉంది. దీంతో దక్షిణాఫ్రికాతో సమానంగా పాయింట్లు ఉన్నప్పటికీ టేబుల్‌లో భారత్ ఇప్పటికే రెండో ప్లేసులో ఉంది. ఇక టీమిండియా సెమీస్ చేరాలంటే మిగిలిన రెండు మ్యాచులలో తప్పకుండా గెలవాల్సి ఉంది. ప్రస్తుతం టీమిండియా నెట్ రన్ రేట్ 2.511, దక్షిణాఫ్రికా నెట్ రన్ రేట్ కంటే -0.546 మెరుగ్గా ఉంది. ఒకవేళ టీమిండియా తన తదుపరి రెండు మ్యాచులలో ఒకదాంట్లో ఓడిపోతే.. సెమీస్ అవకాశాలు దక్షిణాఫ్రికా మ్యాచ్ ఫలితాలపై ఆధారపడి ఉంటాయి. దక్షిణాఫ్రికా మిగిలిన రెండు మ్యాచులలో బంగ్లాదేశ్, నెదర్లాండ్స్‌తో తలపడనుంది. ఇందులో ఒక దాంట్లో ఆ జట్టు ఓడిపోతే భారత్ ముందంజ వేసే అవకాశం ఉంది. అలా కాకుండా భారత్.. ఆసీస్ చేతిలో ఓడిపోయి.. ప్రొటీస్ జట్టు రెండింట్లోనూ గెలిస్తే.. టీమిండియా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకుంటాయి. ఇక గ్రూప్-ఏ నుంచి పాకిస్థాన్, నెదర్లాండ్స్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించాయి. ఆ రెండు జట్లూ ఆడిన మూడు మ్యాచులలోనూ ఓడిపోయాయి. ప్రస్తుతం గ్రూప్-ఏలో ఆస్ట్రేలియా 3 మ్యాచులలో 3 విజయాలు, ం4.391 నెట్ రన్ రేట్‌తో టేబుల్ టాపర్‌గా ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609